

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 295 • పేజీలు : 12 • బుధవారం 17 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur| Ongole| Nellore Tirupati

## జైలులో కవితకు అస్వస్థత

- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు



న్యూఢిల్లీ,జూలై 15 : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వర కూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు మిగతా 7లో

## ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

- ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ : రాజ్‌నాథ్



శ్రీనగర్,జూలై 16 : జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు మిగతా 7లో

## 21న అఖిలపక్ష సమావేశం..



న్యూఢిల్లీ,జూలై 15 : వచ్చే సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో జులై 21 (ఆదివారం)న అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అన్ని పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్లు ఈ భేటీకి హాజరైనట్లయితే.. ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హాజరుకావడం ఇదే తొలి సారి. కానుంది. అయితే, మిగతా 7లో

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
- ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు..
- మహిళలకు ఫ్రీ బస్సు అమలుపై ప్రణాళిక
- పౌరసరఫరాలశాఖ 2 వేల కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారంటీ
- 22 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ
- ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు..
- చెడ్డపేరు తేవద్దు..తెచ్చుకోవద్దు
- మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన
- రిలీజ్ చేసిన శ్వేతపత్రాలను కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయం
- లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి
- శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి



# కొత్త ఇసుక పాలసీకి ఆమోదం

ఎపి కేబినేట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, జూలై 15 (ఆంధ్రపత్రిక): సీఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన కేబినెట్ భేటీలో.. పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఇసుక పాలసీని రద్దు చేసిన ప్రభుత్వం.. కొత్త ఇసుక పాలసీకి ఆమోదం తెలిపింది. త్వరలో కొత్త ఇసుక పాలసీ విధి విధానాలు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. మరోవైపు మిగతా 7లో

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు..



- రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్
- వాన్స్ భార్య ఉషా చిలుకూరి..ఎపి మూలాలున్న వ్యక్తి
- అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అభ్యర్థి ట్రంప్..
- ఎవరీ ఉషా చిలుకూరి? ఆమె తల్లిదండ్రులు ఎవరు..?
- మా జీవితాల్లో ఏ మార్పు రావాలని కోరుకోవడం లేదు:వాన్స్

వాషింగ్టన్,జూలై 16 : అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా అత్యంత విధేయుడైన జేమ్స్ మిగతా 7లో

## తాగునీటి అవసరాలకే నీటిని వినియోగించాలి

- శ్రీశైలం,సాగర్ నుంచి నీటి విడుదలకు కేఆర్ఎంబీ ఉత్తర్వులు
- ఏపీకి 4,500 టీఎంసీలు, తెలంగాణకు 5.414 టీఎంసీలు



అమరావతి,జూలై 15 (ఆంధ్రపత్రిక) : తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల కోసం కష్ణానదీ యాజమాన్య బోర్డు మంగళవారం. ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీశైలం, సాగర్ లో ఉన్న 9.914 టీఎంసీలు తెలంగాణ, ఏపీకి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్రిసభ్య కమిటీ మిగతా 7లో



## నేడు మోదీతో బాబు భేటీ

- ఢిల్లీకి వెళ్లిన సిఎం చంద్రబాబు నాయుడు
- రాత్రికి అక్కడే బసచేయనున్న సిఎం చంద్రబాబు
- చంద్రబాబు పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

7లో

## డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు

- విద్యాదీవెన స్థానంలో పాత విధానం అమలు - మంత్రి లోకేశ్



అమరావతి,జూలై 15 (ఆంధ్రపత్రిక) : రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతోన్న విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత విధానం అమలు చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఉన్నత విద్యపై అధికారులతో సమీక్ష మిగతా 7లో

## హోంమంత్రి అనిత ఆగ్రహం



- కూతురు కిడ్నాప్.. ఫిర్యాదు చేస్తే హత్య కేసు..
- గత ప్రభుత్వంలో పోలీసుల దాష్టీకం
- కేసు రీ ఓపెన్ చేయాలని హోంమంత్రి ఆదేశాలు

7లో

## కెసిఆర్ పిటిషన్‌పై విచారణ

- విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి
- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం సూచన
- విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలు..



న్యూఢిల్లీ, జూలై 16 : విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ మిగతా 7లో

## ఎపిలో మహిళలకు శుభవార్త



- ఎపిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
- ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- సాధ్యాసాధ్యాల్ని అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక

అమరావతి, జూలై 16 (ఆంధ్రపత్రిక): ఏపీలో మహిళలకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలక మైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు తేదీని ప్రకటించింది. ఇప్పటికే అధికారులు మిగతా 7లో

## గతంలో భారీ అవినీతి



- తితిదే మఠాల భూములనూ పెద్దిరెడ్డి కుటుంబం వదల్లేదు..
- భారీ భూదోపిడీ చేసిన వైకాపా నేతలు
- ఏపీ మంత్రి రామప్రసాద్‌రెడ్డి ఆరోపణలు

అమరావతి, జూలై 16 (ఆంధ్రపత్రిక): గత ఐదేళ్లలో వైకాపా నేతలు భారీ భూదోపిడీకి పాల్పడ్డారని ఏపీ మంత్రి మిగతా 7లో

## రాజధాని అమరావతికి కొత్త కళ



- అమరావతికి బిగ్‌న్యూస్ చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ..
- అమరావతిలో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయం ఏర్పాటు!
- కార్యాలయం ఏర్పాటుకు వేగంగా అడుగులు..త్వరలో సీఆర్డీయే ఆమోదం
- ఏపీలో పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న కూటమి సర్కార్..

అమరావతి, జూలై 16 (ఆంధ్రపత్రిక): ఏపీలో కూటమి సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర రాజధాని అమరావతికి కొత్త కళ వస్తోంది. ముఖ్యంగా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రాంతంలో పాగా వేసేందుకు వచ్చిన సంస్థలన్నీ ఆ తర్వాత వైసీపీ మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సమస్యలు పరిష్కారించాలి

వచ్చే పార్లమెంట్ సమావేశాలు అందరికీ కీలకమే. బడ్జెట్ సమావేశాలు కావడంతో కేటాయింపులపై అన్ని రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. అలాగే వేతన జీవులు ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబుల కోసం ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లుగా ఈ సమస్యను పక్కదారి పట్టించి నిర్మలా సీతారామన్ గారడీ విద్యను ప్రదర్శించారు. అలాగే జిఎస్టీ స్లాబులను తగ్గించాల్సి ఉంది. అనేక రకాలైన సరుకులపై ఇబ్బడి ముబ్బడిగా జిఎస్టీ వేస్తున్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపైనా ఇష్టారాజ్యంగా జిఎస్టీ వాయిస్తున్నారు. వ్యాపారులు జిఎస్టీ తదితర వెసలుబాటు కోసం చూస్తున్నారు. ఇవన్నీ కూడా చర్చించాలి. ఎంపిలు ఈ విషయాలను అవగాహన చేసుకుని, ప్రజలపై పడుతున్న భారాలపై పార్లమెంట్ వేదికగా చర్చ చేయాలి.

ఇదే క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా కేటాయింపుల కోసం ఎదురు చూస్తున్నాయి. విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపిస్తోంది. ఇటీవలే ఇరు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు కలిసి చర్చించుకున్నారు. అలాగే కేంద్రం కూడా అనేక విషయాల్లో హామీలను నెరవేర్చాల్సి ఉంది. నిజానికి చట్టబద్ధంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాలన్న అభిప్రాయం గతంలో పాలించిన తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించ లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తూ వచ్చింది. కానీ ఇప్పుడలా చేయడానికి లేదు. సమస్యలను దాటవేయడం ఇక కుదరదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో తాజాగా ఇప్పుడు ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభల్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఇంతకాలం ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్ధరించామన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడ నట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్ధంగా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి.

కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇస్తూ వచ్చిందో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటానికి సిద్ధంకావాలి. ముఖ్యంగా ఎపిలో ఎన్‌డిఎ కూటమి సర్కార్ ఉన్నందున స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించ లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకయింది. ఈ క్రమంలో ప్రైవేటీకరణను ఆపేయడంతో పాటు, దానికి నిధులు కేటాయించి బలోపేతం చేయించే బాధ్యతను టిడిపి, బిజెపిలు ఉమ్మడిగా తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ఇంతకాలం విశాఖ ఉక్కు కార్మికులకు కేంద్రం భరోసా ఇవ్వలేకపోయింది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయకోణంలో కాకుండా కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే విధంగా నడచుకోవాలి. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను ఐదేళ్ళ పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. వివిధ అంశాలపై పార్లమెంటులో పోరాడాలని నిర్ణయించినం దున, అందుకు సన్నద్ధంగా ఉండాలని లెఫ్ట్ తదితర పార్టీలో కోరుతున్నాయి.

పోలవరం, విశాఖ ఉక్కు,రాజధానిపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాల్సి ఉంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా ఎపి వెలుగొందుతోంది. మూడు రాజధానులు అంటూ ఆంధ్రుల రాజధాని అమరావతిని దేశ ప్రజల ముందు నవ్వులపాలు చేశారు. మొత్తంగా ఇరు రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలు ఇప్పుడు కేంద్రం ముందున్నాయి. బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భద్రాచలంలోని విలీన మండలాలు, నిధుల కేటాయింపు తదితర అంశాలన్నీ పరిష్కరించాల్సి ఉంది. అలాగే పోలవరం, అమరావతి, కడప ఉక్కు, భోగాపురం ఎయిర్‌పోర్టువంటివన్నీ త్వరగా పూర్తి చేసుకోవాల్సిం ఉంది. రోడ్ల విస్తరణ,ట్రిపుల్ ఆర్ రహదారి నిర్మాణం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం కూడా ఉదారంగా వ్యవహరిం చాలి. అభివృద్ధిపై దృష్టి సారించేలా నిధుల కేటాయింపులు చేయాలి.

అలాగే విభజన సమస్యలపై కమిటీ ఇచ్చిన సూచనలు పాటించాలి. ఇరు రాష్ట్రాల సిఎంలతో కలసి చర్చించి పరిష్కారానికి చొరవ చూపాలి. ఇప్పటికే పదేళ్లు గడిచాయి. ఇంకా తాతత్సారం చేయడం ఎంతమాత్రం మంచిది కాదని గుర్తించాలి. గతానికి భిన్నంగా మోడీ తన పాలనా తీరును ముందుగా మార్చుకుంటే తప్ప వీటిని సమస్యలుగా గుర్తించలేరు.

# లక్ష్యానికి దూరంగా

## అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం

ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వయ్యస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది "అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం" అని కూడా పిలువ బడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జూలై 17 న జరుపుకుంటారు. యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ ఆధ్వర్యంలో నవంబరు 1-16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటుచేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో గుర్తించారు.రెండో ప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి. ఫెరెంజ్... ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ - ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో, 1989లో ఈ ఆలోచనకు రూప కల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించ బడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణ జరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు




చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతర్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జూలై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం రోమ్ శాసనం, 120 - 7 ఓట్ల తేడాతో ఆమోదిం చబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1, 2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు) కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమే విచారణ జరిపే అధికారాన్ని కల్పించారు. 18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండిటికీ పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్ లోని హేగ్ నగరంలోగల, శాంతి సౌధం లో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన "న్యాయపర వాదనలు" ఆలకించడం, తీర్పు చెప్పడం. అయితే దీని యొక్క విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010 నాటికి, 113 దేశాలు న్యాయస్థానంలో సభ్య దేశాలయ్యాయి, దాదాపుగా అన్ని ఐరోపా మరియు దక్షిణ అమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరో వ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి.కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి.న్యాయస్థానం ఐదు కేసులపై విచారణలు ప్రారంభించింది: ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డార్ఫూర్ (సూడాన్) మరియు రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగి పోయారు.2007 అక్టోబరు 4నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణకర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం యొక్క అధికార పరిధికి వెలుపల ఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్య దేశాల మద్దతు ఉందని చెపుతున్నా, ఐసిసి ఒక న్యాయ వ్యవస్థగా రోమ్ స్టాచ్యూట్‌కు కట్టుబడి, స్వతంత్రంగా, నిష్పాక్షికం గా పని చేస్తుందని ప్రకటిస్తున్నా, లక్ష్య సాధనకు బహుదూరంలో ఉంది. అమెరికా ఆంక్షల నీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) మీద కూడా పడడం, సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు.

-రామ కిష్టయ్య సంగన భట్ల...

# సహజ నటుడు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

మాతృమూర్తి ప్రసవవేదన పడుతోంది. అదే సమయంలో కృష్ణానదికి వరద వచ్చింది. ఆ వరద ప్రవాహంలో పైరు పంటలే కాదు, పశువులు కూడా కొట్టుకుపోయాయి. ప్రసవ వేదన పడుతున్న అభాగ్యురాలున్న ఇంటిని కూడా వరద నీరు చుట్టుముట్టింది. ఇంటి తలుపులు మూసి వరదనీరు ఇంటి లోకి వెళ్ళకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆడవారు తమవంతు కర్తవ్యంగా ప్రసవ వేదనతో సతమతమవుతున్న మహిళను ఒక బోషాణం పైకి ఎక్కించి కాన్పు చేయించారు మంత్రసానులు. మగబిడ్డ పుట్టాడు. పుట్టిన సమయం బేరీజు వేసుకొన్నారు అక్కడున్న మహిళలు. 'గోకులాష్టమి' సమయం అది. ఆ ఘడియల్లో పుడితే అరిష్టమని మనకో వాదన ఉంది. అతడు జీవించి వుండటం క్షేమం కాదని భావించిందో వృద్ధురాలు. ఏడుపు కూడా సరిగా రాని ఆ పిల్లాడి నోట్లో వడ్లగింజలు వేసి చంపాలని ప్రయత్నించటం పిల్లగాని అమ్మమ్మ పసికట్టింది. ఆ వృద్ధురాలి ప్రయత్నాన్ని అడ్డుకొంది. వడ్లగింజలు పిల్లగాడి నోట్లో పడనీయలేదు. ప్రాణం నిలబడింది. పురిటివాసన కూడా పోని వయసులో హత్యాయత్నం నుంచి బయటపడిన ఆ పిల్లగాడు, సుమారు 95 ఏళ్ళు జీవించాడు. నాటకం, బుర్రకథ, సినిమాలు ఆయనకు జీవిత లక్ష్యమయ్యాయి. శక్తి మేరకు నటించి ప్రేక్షకులను తన్మయుల్ని చేశాడు. అతడే మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి 1916 జూలై 7న జన్మించారు. అసలు వీరి స్వస్థలం కృష్ణాజిల్లాలోని కోలవెన్ను. తల్లి సౌభాగ్యమ్మ, తండ్రి వెంకయ్య. తల్లి పుట్టిలు గుంటూరు జిల్లాలోని లింగాయపాలెం. గర్భిణిగానున్న సౌభాగ్యమ్మ పుట్టింటికి వెళ్ళి, సోదరుడు వెంకటప్పయ్య గృహంలో ప్రసవించింది. పురిటి కార్యక్రమాలు ముగిశాక తల్లీ, బిడ్డడు కోలవెన్నుకు వచ్చేశారు. ప్రాథమిక విద్య మొత్తం కోలవెన్నులోనే సాగింది. ప్రాథమికోన్నత విద్య అక్కడికి సమీపంలోని పునాదిపాడులో కొనసాగించారు. తండ్రి మరణంతో ఎనిమిదవ తరగతిలో చదువుకు ముగింపు పలికారు. కోలవెన్నులో వారి తండ్రికి 16 ఎకరాల పొలం వుండేది. పంటలు పండక పొలం అమ్మటం కూడా జరిగింది. చిన్నతనం నుంచిరాధాకృష్ణ మూర్తికి పుస్తకపఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. కోలవెన్నులో ఆ కాలానికే గుర్తింపు పొందిన గ్రంథాలయం వుండేది. గ్రంథాలయంలో చేరితే పుస్తకాలు చదవుకోవచ్చని అభిప్రాయ పడి, కోలవెన్ను గ్రంథాలయంలో చిన్న ఉద్యోగంలో చేరారు. అపుడాయన జీతం నెలకు రెండు రూపాయలు. కుటుంబ ఖర్చులకు అది సరిపోయేది కాదు. మళ్ళీ చదువు వైపు దృష్టి సారించారు. పశువైద్య శాస్త్రంలో డిప్లమా చేశారు. కొంతకాలం పశు వైద్యుడుగా సేవలందించాడు. చిన్నతనం నుంచి కళల పట్ల మిక్కిలినేనికి మక్కువ ఎక్కువ. గ్రామానికి వచ్చే జానపద కళాకారులను ఆసక్తిగా అనుసరిస్తూ, వాటిపై మక్కువ పెంచుకున్నారు. డక్కీలు వాయించటం, తంబురా మీటటం లాంటివి చిన్నతనంలోనే నేర్చుకున్నారు. పంచముఖ ఆంజనేయ నాటక సమాజం ప్రారంభించారు. రంగూన్ రౌడీ, చింతామణి



నాటకాలు ఎక్కువగా ప్రదర్శించేవారు. కష్టజీవులు (బుర్రకథ), హిట్లర్ (వీధి భాగవతం), కన్యకాపరమేశ్వరి (జముఖుల కథ), తెలంగాణ (వీధి నాటకం) లాంటి వాటిలో అనుక్షణం కుస్తీ పడుతుండేవారు. ప్రజా నాట్య మండలి వ్యవస్థాపక సభ్యుడిగా వ్యవహరించి, రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణాలయాలు నడిపి వందలాది శాఖలు స్థాపించారు. విజయవాడలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో 'ఆంధ్ర ఆర్టు క్రియేటర్స్' స్థాపనలోనూ మిక్కిలినేని కీలకపాత్ర పోషించారు.వీరు కళాకారునిగా కొనసాగుతూనే మిత్రుడు వీరమాచనేని సుబ్బారావు ప్రోత్సహంతో విజయవాడలోని చెట్ల బజారులో "చౌదరీ విలాస్" అనే హెూటలు ప్రారంభించారు. అప్పటికి విజయవాడలో వుండే హెూటళ్ళంనిటిలోనూ క్రింద కూర్చుని, విస్తరి మీద వడ్డించిన పదార్థాలు తినటం ఆనవాయితీ. ఆ ఆనవాయితీని దూరంగా తోలిన విజయవాడలోని రెండవ హెూటల్ చౌదరీ విలాస్. మహాత్మాగాంధీ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా ఒకసారి పునాదిపాడులో ప్రసంగించారు. ఆ ప్రసంగం విన్న మిక్కిలినేని ఉత్తేజితుడై ఖద్దరు ధారిగా మారి, చనిపోయే వరకు ఖద్దరునే ధరించారు. జాతీయభావాల్ని ప్రేరేపించే గేయాలు గ్రామగ్రామాన వినిపించి ప్రజల్ని చైతన్యపరిచే ప్రయత్నం ముమ్మరంగా చేశారు. భగత్సింగ్ ఆత్మబలిధానం, స్ఫూర్తితో క్రమక్రమంగా వామపక్షభావాలకు ఆకర్షితుడై, కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో సైతం చురుగ్గా పాల్గొంటుండేవారు. మచిలీపట్నంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుశిక్ష కూడా అనుభవించారు. విజయవాడ మచిలీపట్నం రైల్వే రహదారిలో పునాదిపాడు సమీపంలో 'ఉప్పలూరు' రైల్వేస్టేషన్ని ఉద్యమకారులు తగులబెట్టారు. ఆ సందర్భంగా మిక్కిలినేని మలబారు పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిన్నారు. అటు తర్వాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని మూడుసార్లుఅరెస్ట య్యారు. నిజాంకు వ్యతిరేకంగా నిర్వహించబడే కార్యక్రమాల్లో భాగంగా మిక్కిలినేని తన జీవిత సహచారిణి సీతారత్నంతో కలిసి "మాబాట" నాటకం పలుచోట్ల ప్రదర్శించి ప్రశంసలనందు కున్నారు. పూనే, షోలాపూర్, అహమ్మదాబాద్, బొంబాయి లాంటి రాష్ట్రేతర ప్రదేశాల్లో కూడా ప్రదర్శించి బలరాజ్ సహానీ, పి.పి. జ్యోషి లాంటి వారి ప్రశంసలనందు కున్నారు. గుంటూరు జిల్లా అచ్చం పేట వద్ద, కన్యకాపరమేశ్వరి, జముకుల కథ ప్రదర్శించేందుకు వెళ్ళగా పోలీసులు అడ్డగించే ప్రయత్నం చేశారు. గ్రామస్థులు పోలీసులపై రాళ్ళు రువ్వి, మిక్కిలినేని అండగా నిలిచారు. వారిని మిక్కిలినేని సమాధాన పరిచి, పోలీసులతో వెళ్ళగా సత్తెనపల్లిలో నిర్బందించారు. ఇద్దరికి పరిమితమైన గదిలో ఆరుగురిని 15 రోజులు నిర్బంధించారు. 1950లో "దీక్ష" సినిమాలో మిక్కిలినేని రాధాకృష్ణ నటించే సదవకాశాన్ని కె. యస్ ప్రకాశరావు కల్పించారు. అది మొదలు సినీరంగంలో దేదీప్యమానంగా వెలుగొందారు. సాంఘికం, జానపదం, చారిత్రకం, పౌరాణికాల్లోంచి వివిధ అంశాలకు చెందిన సినిమాల్లో ఆయన నటించారు. ఆయన సుమారు 400 సినిమాల్లో నటిస్తే, వాటిలో 150 చిత్రాలు నందమూరి తారక రామారావు సరసన నటించినవే కావటం విశేషం. 'కన్నడ కంఠీరవ' బిరుదాంకితుడు రాజ్కుమార్తో కలిసి, 'మనోహర' చిత్రంలో నటించి సెహభాష్ అనిపించు కున్నారు.1997 సినీరంగానికి దూరంగా జరిగి ప్రశాంత జీవితం కొనసాగించారు. సినీ రంగంలో కొనసాగుతున్న కాలంలోనే "జానపద కళల చరిత్రకు అక్షరబద్ధం చేశారు. "ఆంధ్ర నాటకరంగ చరిత్ర, నటరత్నాలు, తెలుగువారి జానపద కళారూపాలు, తెలుగువారి చలనచిత్ర కళ, ఆంధ్రుల నృత్య కళావికాసం, నటీ నటులకు నా అభినయ సందేశం" లాంటి 13 గ్రంథాలు రచించారు.1982లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 'కళాప్రపూర్ణ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక యన్.టి.ఆర్. ఆత్మ గౌరవ పురస్కారం", తెలుగు విశ్వ విద్యాలయం, నాగార్జున విశ్వ విద్యాలయంల పురస్కారాలు' తానా జానపద కళా పరిశోధక పురస్కారం, యార్లగడ్డ రాజ్యలక్ష్మి పురస్కారం, సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ లాంటివి. అందుకొన్న మిక్కిలినేని, 350కి పైగా సన్మానాలు కూడా అందుకున్నారు. అమెరికా, ఇంగ్లాండుల్లో పర్యటించి వచ్చారు.

సి.నా.రె., గుమ్మడి, నేరెళ్ళ వేణుమాధవన్, యన్.టి.ఆర్. లు వీరికి అత్యంత సన్నిహితులు. వీరిని షష్టచతుష్టయంగా భావించే మిక్కిలినేని 2011 ఫిబ్రవరి 21న స్వర్గస్తులయ్యారు.

-దాసరి ఆళ్వారస్వామి...

# పండగలకు అబ్బాయిలకు బోణీ తొలి ఏకాదశి

తిథులు అన్నింటిలోకి ఏకాదశి తిథి పరమ పవిత్రమైనది. ప్రతి మాసంలో 15 రోజులకు ఒకసారి వచ్చే ఏకాదశి ఉపవాసాల దినం."గృహస్థో బ్రహ్మచారి చ ఆహితాగ్నిస్త్ర దైవచ, ఏకాదశ్యాంశ భంజిత పక్ష యోరు భయో రపి" అని అగ్ని పురాణాదులు స్పష్టం చేస్తున్నా యి. గృహస్తులకు, బ్రహ్మచారులకు, నిత్యాగ్ని హెూత్రులకు సైతం ని మిత్తమైన కర్మగా, ఉపవాసాద్యాచరణము విధించ బడినది. ఏకాదశి దినం శ్రీమహా విష్ణువుకు ప్రీతిపాత్రమైన "హరివాసము" అని కొని యాడారు బడుచున్నది. ఉత్తరాయణంలో కంటే దక్షిణా యనంలో పండుగలూ పబ్బాలూ అధికం. ఆరోగ్య పరిరక్షణార్థం నియమాలు ఎక్కువగా పాటించాల్సి ఉండడం చేత, నియమ పాల నార్థం పూర్వీ కులు వ్రతాలు, ఉత్సవాలు ఎక్కువగా నిర్దేశించారు. అలాంటి పండ గలకు, పబ్బాలకు "బోణీ" వంటిది ఆషాడ శుక్లపక్ష ఏకాదశి. చాతుర్మాస్య దీక్షా దినాల ఏకాదశులలో మొదటిది కావడ ం చేత "తొలి ఏకాదశి"గా నామాంతరం గల దినమైనది. "ప్రధ మైకాదశి" అను సంస్కృత నామాన్ని బట్టి తెలుగు వారు దీనిని తొలి ఏకాదశి అని వ్యవహరిస్తున్నారు. తర్వాత రాగల పండుగలకు పబ్బాలకు ఇది తొలిది. నిష్టా పరులకు సనాతన సాంప్రదాయ ఆచరణ ఆసక్తులకు ఇది ఉపవాస దినం. ఈనాటి నుండి నాలుగు మాసాల పాటు ప్రతి దినం పురాణ గ్రంథాలు పఠించడం సదాచారంగా వస్తున్నది. అన్ని ఏకాదశులలోకి ఆషాఢ శుక్ల ఏకాదశి మహా విష్ణువుకు అత్యంత ప్రీతిపాత్ర మైనదిగా భావించ బడుతున్నది. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు.. బ్రహ్మ వరంతో దేవతలను, రుషులను హిం సించాడని, ఆ రాక్షసుడితో మహా విష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసి పోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా.. శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించి, ఆ రాక్షసుణ్ని అంతం చేసిందని, ఇందుకు సంతోషించిన శ్రీమహా విష్ణువు ఆ కన్యను వరం కోరుకో మనగా.. తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకాగా, నాటి నుంచి ఆమె 'ఏకాదశి' తిథిగా వ్యవహారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి సాధువులు, భక్తులు 'ఏకాదశి' వ్రతం ఆచరించి విష్ణుసాయుజ్యం పొందినట్లుగా పురాణ కథనాలు. ఈరోజు మొదలుకొని విష్ణుమూర్తి నాలుగు నెలలపాటు, పాతాళ లోకంలో బలి చక్రవర్తి ద్వారం వద్ద ఉండి, కార్తీక శుక్ల ఏకాదశి నాడు వెనక్కి తిరిగి వస్తారని చెబుతారు. అలాగే ఈ దినం విష్ణు మూర్తి, నాలుగు నెలల పాటు క్షీర సముద్రంలో శేష సాయిపై పండు కొని, కార్తీక శుక్ల ఏకాదశి నాడు మేల్కొంటారని అని పురాణాలు వివరిస్తున్నాయి. గదాధర పద్ధతి దీనిని "హరి శయనం" అంటు న్నది. అలాగే "దేవ శయని ఏకాదశి" అని పురాణాలు పేర్కొం టున్నాయి. ఈ దినంతో ప్రారంభించి, మహా విష్ణువు నాలుగు నెలల పాటు క్షీర సముద్రంలో శయనించి, కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని, పురాణాలు చెబుతున్నాయి. అందులకే దేనికి "దేవ శయన ఏకాదశి" అని, "శయనైకాదశి" అని పేర్లు కూడా ఉన్నా యి. వైష్ణవాలయాలలో ఈ దినం నాడు విగ్రహాలను, ఆభరణాలతో అలంకరించి పూజిం చడం ఆచారం. ఆషాడ మాస శుక్ల ఏకాదశి నాడు ఉపవాసం ఉండి చాతుర్మాస్య వ్రత కల్పం ప్రారంభి ంచాలని శ్రీకృష్ణుడు ధర్మరాజుకు చెప్పినట్లు గ్రంథస్తం. బ్రహ్మ వైవర్త పురాణ ఆధారంగా చాతుర్మాస్య దీక్షను ఆషాఢ శుద్ధ ఏకాదశితో ప్రారం భించి, విష్ణుమూర్తి పూజలు చతుర్మాస్య వ్రతం మొదలుకొని ఏకాద శి, ద్వాదశి, అమావాస్య, పౌర్ణమి, కర్కాటక సంక్రాంతి, పర్వదినా లలో ఉపవాస దీక్షలో ఉంటూ, కార్తీక శుక్ల ఏకాదశి వ్రతం పూర్తి చేయడం ఆచారం. పిప్పల వృక్ష ప్రదక్షణలు, దేవాలయాలలో దీపా రాధనలు, చాతుర్మాస్య ఆచరణలో ప్రధానాలు. చాతుర్మాస్య దీక్షా పరులు, సరస్వతి దేవిని కూడా పూజించడం, కొన్ని చోట్ల ఆచా రంగా ఉంది.తెలుగు దేశపు వ్యవహారాల ప్రకారం గుంటూరు మం డలంలో కొన్ని ప్రాంతాలలో దీనిని "పేలపిండి ఏకాదశి" అంటారు. పేలాలు విసిరి పిండి చేసి, బెల్లంలో కలుపుకొని తింటారని ఆ పేలా ల పిండి మీద కూడా ఆచారంగా కొనసాగింది. ఉభయ గోదావరి మండలాల్లో మాగాణి గ్రామాల్లో రైతులు ఈ దినం నాడు



కొత్త పాలేర్లను కుదుర్చు కుంటారు. ఆ ప్రాంతాల్లో వాళ్లకు తొలి ఏకాదశి దానికి ముందు దినాలు, ఆటవిడుపు సమయాలు. తొలి ఏకాదశి నాడు కానీ, తర్వాత ఈ రోజున కానీ, కొత్త పాలేరులకు కొత్త బట్ట లు, కొత్త కర్రలు ఇచ్చి, పిలిచి పిండి వంటలతో భోజనాలు పెట్టడం కూడా ఆచారంగా ఉన్నట్లు కొన్ని గ్రంథాలు పేర్కొంటున్నాయి. "ఏరు ముందా"... "ఏకాదశి ముందా" అని నెల్లూరు జిల్లాలో ఒక సామెత ఉంది.

ఆషాడం నుండి మేఘోదయం అగు చుండుట చేత, ఏరువా క పనుల ప్రారంభించేవారు. ఏటి నీటి కోసం ఎదురు చూడడం, సామాన్యంగా ఆషాఢ శుక్ల ఏకాదశి వరకు నీటి వనరులలో కొత్తనీరు రావడం కద్దు. అందుచేత ఏరు, ఏకాదశి పందెము వేసుకొని "నేను ముందా... నీవు ముందా" అని పోటీ పడతాయని అలం కార ఉక్తి ఒక సామెతగా వాడుకలో ఉంది. ఏకాదశి వ్రతాలను ఏకా దశి పర్వదినం తో ప్రారంభించి 11 ఏకాదశుల వ్రతాచరణ సదాచారమై ఉంది. సౌభాగ్యానికి సుఖ సంతోషాలకు ఏకాదశి దేవత అనుగ్రహ సిద్ధికై సువాసినులు సామూహిక ఏకాదశి వ్రతాలను ఆచరించడం పరంపరానుగతంగా వస్తున్నది.

# అందరి సహకారంతో అమరావతి అభివృద్ధి

## 3వ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ప్రభుత్వం నిర్మాణం చేసిన రోడ్లు, సైడు కాలువలు, డ్రైనేజీలను ఇబ్బంది కలగకుండా సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కరెన్సీనగర్ ఆంజనేయస్వామి గుడి పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మంగళవారం ఉదయం పర్యటించారు. స్థానిక పెద్దలు, కార్పోరేషన్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రహదారులు, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతిని అభివృద్ధి చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధికి రాష్ట్రంలోని ప్రజలుగా మనమంతా ఆయనకు పూర్తిగా సహకరించాలని చెప్పారు. రాజధానిలో భాగంగా నగరంలో నిర్మాణం చేసిన రోడ్లు, సైడు డ్రైనేజీ, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించుకుంటూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. భవనం నిర్మాణం చేసేటప్పుడు సైడు కాలువలను నిర్మాణం చేసుకోవడం, అవి మట్టితో పూడి పోకుండా జాగ్రత్తలు తీసుకోవడం, సైడు



కాలువల్లో చెత్త ఇతర వ్యర్థాలను పడవేయకుండా ఉండటం, రహదారుల ధ్వంసం చేయకుండా ఉండటం వంటి పనులు చేసి ప్రభుత్వానికి సహకారం అందించాలన్నారు. నగరంలోని రోడ్ల నిర్మాణం పూర్తి అయినా కొన్ని ప్రాంతాల్లో సైడు కాలువల నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు పూర్తి స్థాయిలో అవ్వకపోవడం వల్ల రోడ్లపై వర్షం నీరు కొన్ని ప్రాంతాల్లో నిల్వ ఉంటున్నాయన్నారు. అందరం కలిసి విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. విజయవాడ నగరాన్ని రాజధానిగా అభివృద్ధి చేసుకోడానికి గత ప్రభుత్వంలో కొన్ని అడ్డంకులు తలెత్తాయని వాటిని కూడా ఇప్పుడు అధిగమించామని చెప్పారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే విజయవాడ నగరానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు తాడి బాబూరావు, గద్దె రమేష్, గుత్తికొండ కృష్ణమోహన్, రత్నం నాగేశ్వరరావు, యలమంచిలి వందు, నీలం సాయి రంగారావు, గుణమాల రాజశేఖర్, ఈశ్వర్ పేరేపి, మాధవ రావు, అలికాన చంద్రశేఖర్, గూడూరు సాయి సుమంత్, సి.సి సామ్రాజ్యం, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆంటోని తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 62 శాతం సీట్ల భర్తీ

**సాంకతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య**

**ముగిసిన పాలిసెట్ తుదిదశ ప్రవేశాల ప్రక్రియ**

**జులై 20లోపు పాలిటిక్నిక్‌లలో విద్యార్థుల రిపోర్టింగ్**

**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన తరువాత రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు కళాశాలల్లో 46 శాతం కన్వీనర్ కోటా సీట్లు భర్తీ అయ్యాయని సాంకతిక విద్యా శాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. మొత్తం 262 విద్యా సంస్థలలో 81,420 సీట్లు ఉండగా, 37,036 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో 17,943 సీట్లు ఉండగా, 62 శాతం మేర 11,042 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. ప్రవేటు సంస్థల పరంగా 174 పాలిటెక్నిక్ లలో 63,477 సీట్లు ఉండగా, 41 శాతం మేర 37,483 సీట్లు భర్తీ చేసామని కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ 2024లో అర్హత పొందిన అభ్యర్థుల సంఖ్య 1,24,430 కాగా, చివరి దశలో 2,307 మంది అభ్యర్థుల నమోదు చేసుకున్నారు. చివరి దశ వరకు నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థులు 43,618 మంది కాగా, వారిలో 41,390 అభ్యర్థులు అర్హత సాధించారు. చివరి దశలో ఎంపికలను 13,080 అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు. తుదిదశలో తాజా అడ్మిషన్ల సంఖ్య 6,780గా నమోదైందన్నారు. ఇప్పటికే తరగతులు ప్రారంభం అయినందున చివరి దశలో సీట్లు పొందిన విద్యార్థులు గురువారం నుండి జులై 20వ తేదీ లోపు అయా కళాశాలల్లో ఆన్ లైన్ లో వ్యక్తిగత రిపోర్టింగ్, కళాశాలలో రిపోర్టింగ్ రెండింటినీ పూర్తి చేయవలసి ఉందని డాక్టర్ బి నవ్య వివరించారు.

# రెవెన్యూ సంఘాలు అందరం సహకరిస్తాం



**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** విభజిత ఆంధ్రప్రదేశ్‌లో తొలి మహిళా చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి.సి.ఎల్.ఏ) గా భాధ్యతలు చేపట్టిన జి.జయలక్ష్మి, ఐఏఎస్., చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్‌గా భాధ్యతలు చేపట్టిన జి.జయలక్ష్మి, ఐఏఎస్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఏ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఇతర రెవెన్యూ సంఘాలు ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తూ, చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి.సి.ఎల్. ఎ)గా ఇటీవల నియమితులైన జి.జయలక్ష్మి, ఐఏఎస్ మంగళగిరిలోని సి.సి.ఎల్.ఏ కార్యాలయంలో వారు సి.సి.ఎల్.ఏగా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.... బొప్పరాజు గారి అధ్యక్షతన 1.ఏ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, 2.ఏ.పి.డిప్యూటీ కలక్టర్స్ అసోసియేషన్, 3.ఏ.పి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్, 4.ఏ.పి.విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏ.పి రెవెన్యూ సర్వీసెస్ అససియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏ.పి.జి.ఏ.సి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను మరియు ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చెరవేయడంలో, రెవెన్యూ శాఖకు మంచి పేరు తేవడంలో రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులందరూ శ్రమించి పనిచేస్తారని, పరిపాలనలో రెవిన్యూ ఉద్యోగులు, అధికారులు మరియు రెవెన్యూ సంఘాలు అందరం సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి డిప్యూటీ కలెక్టర్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, ఉపాధ్యక్షులు ఏకా మురళీ, కమ్మ శ్రీనివాసరావులు,ఏ.పి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమేష్ కుమార్, ఉపాధ్యక్షులుఎన్ శ్రీనివాస్, జాహ్నవి, ఆర్.వెంకట రాజేష్, సిటీ యూనిట్ అధ్యక్షులు గౌస్ బుడే, కార్యదర్శి దామా వేంకటేశ్వర రావు, ఎన్.టీ.ఆర్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ , కార్యదర్శి బత్తిన రామ కృష్ణ, ఏ.పి.జే.ఏ.సి. అమరావతి క్యాపిటల్ యూనిట్ చైర్మన్ ఆర్. దుర్గా ప్రసాద్, ఏ.పి.జే.ఏ.సి. అమరావతి ఉమెన్ వింగ్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పొన్నూరు విజయ లక్ష్మి, ఏ.పి.గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొనా ఆంజనేయ కుమార్(చంటి), ప్రధాన కార్యదర్శి జి.అనుపమ, ఏ.పి.గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రమయ్య, కోశాధికారి సి.హెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్షేమ విస్తృత శ్రేణి సాంకేతికతతో పంట బీమాకు విప్లవాత్మక సామర్థ్యం

**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ తమ యాజమాన్య క్షేమ ప్లాట్ఫారమ్ కు నవీకరిం చబడిన వెర్షన్ ను అందిస్తోంది. తద్వారా ఈ ఖరీఫ్ సీజన్ కోసం తమ పంట బీమా ఉత్పత్తి అయిన 'సుకృతి'ని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేస్తుంది. ఈ ఆధునీకరణలు మరింత సామర్థ్యాన్ని తీసుకురావ టంతో పాటుగా తమ ఖరీఫ్ పంటను ప్రమాదాల నుండి రక్షించుకోవాలని చూస్తున్న భారతదేశంలోని కోట్లాది మంది రైతులకు సేవా డెలివరీని మెరుగుపరుస్తాయి. ఈ ఖరీఫ్ లో పంట బీమా ప్రీమియం ఎకరానికి రెండు ప్రమాదాల వరకు సరసమైన ప్రారంభ ధర రూ.499గా ఉంటుంది. డైనమిక్ ధర, పూచీకత్తు, నిరంతర వ్యవసాయ పర్యవేక్షణ, వేగవంతమైన క్లెయిమ్ ల పరిష్కారం కోసం యాజమాన్య కృత్రిమ మేధస్సు అల్గారిథమ్ల ద్వారా ఆధారితమైన వినియోగదారు స్నేహపూర్వక, సహజమైన క్షేమ యాప్ ను ఈ క్షేమ ప్లాట్ఫారమ్ కలిగి ఉంది.

kshema


ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9849998069, 8639287624


**కాంపాక్ట్ ఎస్యూవీ డిజైన్ గ్లింప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన**

# స్కోడా ఆటో ఇండియా




**విశాఖపట్నం, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో ప్రీమియం బ్రాండ్ కార్లు ప్రతీక స్కోడా ఆటో ఇండియా నుంచి స్కోడా కార్లలో సరికొత్త ఎస్.యు.వి త్వరలో మార్కెట్ లోకి రాబోతుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. త్వరలో స్కోడా ఆటో ప్రపంచవ్యాప్తంగా దాని 129వ వార్షికోత్సవం జరుపు కోబోతోం దని, అదే సమయంలో భారతదేశంలో 24వ వార్షికోత్సవం జరగనుందని, ఈ సందర్భంగా 2024లో కొత్త కాంపాక్ట్ ప్రకటనతో వినియోగదారులకు అద్భుతమైన కారుని అందించబోతోందన్నారు. స్కోడా ఆటో ఇండియా, దీనికి సంబంధించి స్కోడా ఆటో ఇండియా సరికొత్త కారు యొక్క రెండో గ్లింప్స్ ని విడుదల చేసిందన్నారు. సరికొత్త ఎస్.యువి డిజైన్ టీజర్ విడుదల సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.... "మా సరికొత్త కాంపాక్ట్ ఎస్ యు వి ప్రకటనతో 2024 ఏడాదిని ప్రారంభించామన్నారు. 2024 మధ్యలో అంటే ఇప్పటివరకు మేము సరైన ట్రాక్లో ఉన్నామన్నారు. మా సరికొత్త కాంపాక్ట్ ఎస్ యు వి ప్రస్తుతం భారతదేశం అంతటా రోడ్లపై కఠినమైన పరీక్షలు ఎదుర్కుంటుందని, ఈలోపు మేము మా ఉత్పత్తి సన్నాహాలు, అధికసామర్థ్యాలు మరియు నాణ్యమైన స్థానిక సరఫరాదారు భాగస్వామి ర్యాంప్-అప్లతో కలిసి అత్యుత్తమ సూక్ష్మ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరిచే పనిలో ఉన్నట్టు చెప్పారు.

**మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు పూర్తిస్థాయి సేవలకు**

# త్వరితగతిన చర్యలు

**కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర**

**ఎయిమ్స్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన పలు సేవలకు ప్రారంభోత్సవం**





**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలందించేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర అధికారులకు సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని సోమవారం సందర్శించిన ఆయన ఎయిమ్స్ పదవ స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, రోగులతో మాట్లాడిన ఆయన, ఎయిమ్స్ లో అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.

ఎయిమ్స్ లో నూతనంగా ప్రవేశపెట్టిన పలు సేవలను కేంద్ర కార్యదర్శి ఈ సందర్భంగా ప్రారంభించారు. తక్కువ ధరకే నాణ్యమైన మందులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది పరియోజన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సెంట్రల్ స్టెరాయిల్ సప్లై విభాగాన్ని, క్రిటికల్ కేర్ యూనిట్ ను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం మంగళగిరి గణపతినగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన రాష్ట్రంలోనే తొలి ఎన్కాస్ సర్టిఫికెట్ పొందిన ఈ కేంద్రంలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిమ్స్ లో అందుబాటులోకి తీసుకువచ్చిన సౌకర్యాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

**గల్ఫ్ వర్కర్స్**

# సంరక్షణపై దృష్టి

**జిల్లా కలెక్టర్ నాగరాణి**

**రిజిస్టర్ ఏజెన్సీల ద్వారా మాత్రమే గల్ఫ్‌కి వెళ్ళేలా చర్యలు**

**ఉపాధి పొందేందుకు వెళ్లే మహిళలకు ప్రత్యేక శిక్షణకు కార్యాచరణ**

**మహిళలు మోసపోకూడదన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ముందడుగు**





**భీమవరం జూలై 16 (ఆంధ్రపత్రిక) :** గల్ఫ్ వలస కారణంగా ఏ మహిళ మోసపోకూడదనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక కార్యచరణతో రంగంలోకి దిగారు. గల్ఫ్ దేశానికి ఉపాధి కోసం వెళ్లి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా వర్కర్ల ఆవేదనను ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా తెలుసుకున్న కలెక్టర్ నివారణ చర్యలపై దృష్టి సారించారు. ఆక్రమంలో మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ చాంబర్లో ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులతో గల్ఫ్ సురక్షిత వలసలపై సమీక్షించారు. మహిళలు ఏజెన్సీల ద్వారా మోసపోకుండా, నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణతో పాటు సురక్షితమైన మార్గం ద్వారా గల్ఫ్ కు పంపేందుకు తగిన కార్యాచరణ అమలకు చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా నాగరాణి వివరించారు. ఉపాధి కోసం విదేశాలకు ఎలా వెళ్లాలి, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు ఏం కావాలి, ఏజెన్సీ సురక్షితమైనదా కాదా, తొలుత ఎవరిని సంప్రదించాలి, శిక్షణ ఎలా పొందాలి తదితర విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా స్దాయిలో తొలుత "గల్ఫ్ వర్కర్స్ సహాయ కేంద్రం" ప్రారంభించనున్నట్లు వివరించారు. కేంద్ర నిర్వహణ విధి విధానాలపై డి ఆర్ డి ఏ, పోలీస్, ఐ సి డి ఎస్, కార్మిక శాఖల సిబ్బందితో టీమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆరవ తేదీన గుర్తింపు పొందిన, పొందని ఏజెన్సీలతో వర్క్ షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తొలుత గల్ఫ్ కు వెళ్లే మహిళలను గుర్తించి, వర్క్ షాప్ నందు వారికి పూర్తి అవగాహన కలిగిస్తామన్నారు. అనంతరం వారికి వంటలో నిపుణత, భాష, బేబీ కేరింగ్, హౌస్ కీపింగ్ తదితర అంశాలపై పూర్తి శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అయితే జిల్లాలో ఉపాధి మార్గాలు మెండుగా ఉన్నాయని మహిళలు వాటిని సద్విని చేసుకోవాలని నాగరాణి కోరారు. కుటుంబ సభ్యులకు దూరమై సుధూర ప్రాంతాలకు వెళ్లేవారు జిల్లాలో ఉపాధి మార్గాలను తెలుసుకోవాలన్నారు. జూమ్ ద్వారా పాల్గొన్న ఐఎల్ఓ ప్రతినిధి నెహ్వా అద్వానీ, ఇంటర్నేషనల్ నాన్ రెసిడెంట్స్ తెలుగు ఆర్గనైజేషన్ సీఈవో హేమ గల్ఫ్ కు వెళ్లే మహిళ వర్కర్ల భద్రత, సురక్షిత ప్రయాణం పై సూచనలు చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఓవర్సీస్ మ్యాన్ పవర్ జిఎం బి.ఆర్ క్రాంతి కుమారి, హెచ్ ఆర్ మేనేజర్ బి.సతీష్ బాబు, డిఆర్డిఏ పిడి ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా నైపుణ్య శిక్షణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి2బి సమావేశాలను నిర్వహించనున్న అసోచామ్

**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** షార్జా, యూఏఈ ప్రభుత్వం సహకారంతో, యూఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాన్ని విస్తరించడం అనే అంశంపై ప్రత్యేకమైన బి2బి సమావేశాలను నిర్వహించనున్నట్టు అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ప్రకటించింది. ఈ సమావేశాలు ఈ నెల 17, 18, 19 తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని నోవాటెల్ వరుణ్‌లో జరుగుతాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మద్దతుతో నిర్వహించబడనున్న ఈ కార్యక్రమం యూఏఈ, విస్తృత మధ్యప్రాచ్యంలో ఉన్న అవకాశాలతో భారతీయ వ్యాపారాలను అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణా డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్, యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ రవి కుమార్ రెడ్డి కటారు తెలిపారు. ఈ సమావేశాలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, కానీ ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అన్నారు.



# దోమల నివారణ, శానిటేషన్లో ప్రజల భాగస్వామ్యం అవసరం

- ఓవర్హెడ్ రిజర్వాయర్లలో క్లీనింగ్, క్లోరినేషన్ పూర్తి చేయండి..
- విద్యార్థి దశ నుండే శానిటేషన్, దోమల నివారణపై అవగాహన కల్పించాలి..
- ప్రైవేట్ శానిటైజేషన్ ఏజెన్సీలకు కూడా అవగాహన కల్పించాలి..
- అన్ని అర్వో ప్లాంట్ల మ్యాపింగ్ జరపాలి..
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్యం, దోమల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం శానిటేషన్, సీజనల్ వ్యాధులపై పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ జి నృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వారం ఫ్రైడే ను డ్రైడే గా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యాధులు ప్రబలటానికి ముందే వాటిని అరికట్టే విధంగా అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలన్నారు. దోమల ద్వారా ప్రబలే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ముందుగా వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని 288 గ్రామపంచాయతీలో 389 హ్యాబిటేషన్లలో ప్రతిరోజు నిర్వహించే శానిటేషన్ తో పాటు ఈ వర్షాకాల సీజన్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. జిల్లాలోని 588 ఓహెచ్ఐర్ ఓవర్హెడ్ రిజర్వాయర్లలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్లీనింగ్, క్లోరినేషన్ జరగాలని ప్రతి ఓహెచ్ఎర్ ప్లాంట్ క్లీనింగ్ అనంతరం జియో టాగింగ్, ఫోటో ను నిర్దేశించిన ఫార్మాట్లో పొందుపరచాలన్నారు. క్లీనింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇఓపిఆర్డి సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. ఎక్కడైనా ఓహెచ్ఎర్ శుభ్రం చేయలేదని ఆరోపణ వస్తే సంబంధిత ఇఓపిఆర్డి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. డెంగ్యూ, మలేరియా వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు సాధార ణంగా మనం వినియోగించే మంచినీటి నిల్వలనుండి లార్వా ద్వా రా ఉత్పత్తి అవుతాయనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. ఫ్రైడే డ్రై కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో పాటు ప్రజలను భాగస్వాములు చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ వార్డు నచివాలయాలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, పంచాయతీరాజ్ సెక్రటరీలు మున్సివల్ కమిషనర్లు ఫ్రైడే డ్రై డే లో పాల్గొనాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ సిబ్బందితో శానిటేషన్ పై ఏ విధంగా చేయాలన్న దానిపై అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై నచివాలయంతో పాటు నగరపాల సంస్థ పరిధిలోను, గ్రామాలలోని పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కల్పించాలన్నారు మనకు తెలియకుండానే డౌంగ్యూ మలేరియా వ్యాధులు దోమల ద్వారా మన ఇంటి నుండీ వ్యాప్తి జరుగుతుందనే విషయంపై ప్రజలకు అవగాహన ఉండాలి అన్నారు. నగర పాలక సంస్థ, మున్సిపల్, గ్రామ పంచాయితీల వరిధిలోని ఆర్వో ప్లాంట్ల మ్యాపింగ్ చేయాలన్నారు. దోమల నియంత్రణ, శానిటేషన్పై అవగాహన పోస్టర్లు, పాంప్లెట్లు వీడియో షార్ట్ క్లిప్పింగ్స్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థి దశ నుండే శానిటేషన్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే విధంగా ప్రతి శనివారం అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో నిర్వహించే అసెంబ్లీలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా శానిటేషన్ నిర్వహించే పర్యాటక, దేవాదాయ ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందికి కూడా శానిటేషన్, దోమల వ్యాప్తి పై అవగాహన కల్పించాలని కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. అనంతరం సీజనల్ వ్యాధులు, దోమల వ్యాప్తి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే అవగాహన పోస్టర్లు, పాంప్లెట్లను కలెక్టర్ జి సృజన విడుదల చేశారు. సమావేశంలో డియం హెచ్వో డా. యం సుహాసిని, నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డా. ఏ.మహేష్, చీఫ్ ఇంజనీర్ యం ప్రభాకర్రావు, డిపివో శివప్రసాద్ యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డా. వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, నగర పాలక సంస్థ మెడికల్ ఆఫీసర్ రత్నావళి, డిసిహెచ్ఎస్ డా. బిసికె నాయక్ డా. ఎన్టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. జె. సుమన్ ఉన్నారు.

# సెబ్, ఎక్సైజ్ విభాగాలను విలీనం చేయండి

- గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికడతాం
- ఏపీ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజ్ఞప్తి



**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** ఇటీవల కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నో అసాంఘిక శక్తులు పాల్పడుతున్న దుశ్చర్యలకు కారణం అవుతున్న గంజాయి, మత్తు పదార్థాల వినియోగాన్ని, అమ్మకాలను నియంత్రించాలంటే విడివిడిగా ఉన్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ( సెబ్ ), ఎక్సైజ్ శాఖ లను విలీనం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు. గాంధీనగర్ లోని ఎన్జీవో హెూం లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే 'సెబ్' విభాగాన్ని ఎక్సైజ్ శాఖలోని సిబ్బందితో ఏర్పాటు చేసిందన్నారు. ఈ విభాగం ప్రభుత్వంలోని కొందరు పెద్దల అదుపాజ్ఞలలో పని చేసిందన్నారు.రాష్ట్రంలో మద్యం మరియూ ఇసుక విధానాలను సక్రమంగా నిర్వహించేందుకే గత ప్రభుత్వం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను ఏర్పాటు చేశామని చెప్పుకొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వంలోని పెద్దలు తమ స్వప్రయోజనాల కోసం, తమ రహస్య అజెండాను సజావుగా అమలు పరచేందుకే సెబ్ అనే బూచిని ఏర్పాటు చేశారనే విమర్శ ఉందన్నారు. మద్యం, ఇసుక విధానాల్లో మార్పులు, చేర్పులు చేసి క్రమంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను క్రియారహితం చేసినట్లు పలు ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. కొన్ని చట్టాలపై సెబ్ కి రిజిస్ట్రేషన్ అధికారాలు కట్టబెట్టకుండా, క్రమంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించివేశారన్నారు. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసిందనేది జగమెరిగిన సత్యమని, ఈ శాఖలో పనిచేస్తున్న అధికారులకు అసాంఘిక శక్తులపై ఎటువంటి చర్యలు తీసుకునే అధికారం లేకుండా కోరలు లేని పాములా ఈ శాఖ పని చేసిందన్నారు. గత ప్రభుత్వ పాలనా కాలంలో గంజాయి నియంత్రణ కోసం వాస్తవానికి గంజాయి సాగు చేసే వారిపై దాడులు చేసి, పంటను నాశనం చేయాల్సి ఉండగా ఐదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల వల్ల భవిష్యత్ తరం పౌరులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. మన రాష్ట్రంలో తయారైన నాణ్యతలేని మద్యం అమ్మకాల పెంపుదల కోసం మాత్రమే సెబ్ అనే విభాగం పని చేసిందన్నారు. జేఏసీ చైర్మన్ బాబ్జిరావు మాట్లాడుతూ ఎక్సైజ్, సెబ్ విభాగాలను విలీనం చేయాల్సిన అవసరాన్ని తాము ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ లకు ఇప్పటికే వివరించామన్నారు. వారు కూడా ఆయా శాఖల అధికారులతో సమీక్షించి రెండు విభాగాలను కలిపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.గతంలో ఎక్సైజ్ శాఖగా కలసి ఉన్నప్పుడు ప్రతీ ఎక్సైజు స్టేషనులోనూ అధికారులు, సిబ్బంది సంఖ్య 10 నుంచి 15 మంది వరకూ ఉండేవారన్నారు. వారు 3 లేదా 4 మండలాల పరిధిలో అన్ని ఆబ్కారీ మరియు డ్రగ్స్ నేరాలను నియంత్రిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించేలా సమర్థవంతంగా పనిచేసేవారని వివరించారు. ఎక్సైజు శాఖలోని అన్ని స్థాయిల ఉద్యోగుల సేవలను సంపూర్ణంగా వినియోగించుకొనేవారు. ఎక్సైజ్ శాఖను రెండుగా విభజించడం వల్ల గతంలో సమిష్టిగా చేసిన పని విభజించబడింది. కానీ పనిభారం పెరిగింది. పనిచేయాల్సిన పరిధి పెరిగింది. ప్రధానంగా దీని వల్ల ఎక్సైజ్, సెబ్ రెండు విభాగాల్లోనూ సిబ్బంది కొరత ఏర్పడింది. రెండు విభాగాల వల్ల నిర్వహణా వ్యయం పెరిగిందన్నారు. ఎక్సైజ్, సెబ్ ల మధ్య విభజన సహేతుకంగా జరగకపోవడం వల్ల పదోన్నతులు, బదిలీలు వంటి సర్వీసు అంశాల్లో సమస్యలు పెరిగాయన్నారు. దీనివల్ల న్యాయస్థానాల్లో అనవసరమైన వ్యాజ్యాలు దాఖలు అయ్యాయని వివరించారు.ఎక్సైజ్ విభాగం హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ సహాధ్యక్షులు మార్పు కోటయ్య మాట్లాడుతూ 2019 ముందు రాష్ట్రంలో గంజాయి వినియోగం, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ప్రభుత్వ పెద్దలు గమనించి, రెండు విభాగాలను వీలైనంత త్వరలో ఒకే శాఖగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు.సెబ్ అనే విభాగం లోని అధికారులకు కూడా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల గత ప్రభుత్వ మద్యం విధానంపై విడుదల చేసిన శ్వేత పత్రం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. సిఐడి విభాగం అధికారులు విచారిస్తున్న వాసుదేవ రెడ్డి ఇస్తున్న సమాచారం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఎక్సైజ్ లో పరిమితంగా ఉన్న సిబ్బందితో, 4380 ప్రభుత్వ మద్యం దుకాణాలు, 888 బార్ అండ్ రెస్టారెంట్లు , 4148 కల్లు సొసైటీలు, 28 డిస్టిలరీలు, 29 ఐ.ఎం.ఎల్. డిపోలు, 752 పైగా ఉన్న ఆర్.ఎస్., డి. ఎస్. ఉపయోగించే పరిశ్రమలు, హాస్పిటల్స్ పర్యవేక్షణ మరియూ అక్రమాల కట్టడి కష్టసాధ్యం అవుతోందన్నారు.రెండు విభాగాలు ఒకే విభాగంగా మార్పు చేస్తే రాష్ట్రంలో గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఎంతో బలం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సత్వరమే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, అతిసారం వ్యాధులను అరికట్టేందుకు చర్యలు

డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

**నూజివీడు, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు జిల్లాలో స్టాప్ డయేరియా ప్రచారం విస్తృతంగా జరుగుతుందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి మండలం, తాటియాకుల పాలెం గ్రామ పంచాయతీ ఆకస్మికంగా తనిఖీ చేసి మండలంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు, ఓ.హెచ్.ఆర్ త్రాగునీరు ట్యాంకు పరిశీలించి పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఓహెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు 31 వరకు "స్టాప్ డయేరియా కాంపెయిన్" నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని. ప్రత్యేక ప్రణాళిక ద్వారా డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు మేరకు డయేరియా భారిన పడితే బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయితే సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సందర్శించి ఏమైనా డయోరియా కేసులు నమోదు అయితే డేటాను పరిశీలించి వెంటనే చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి టి.నిఖిల్, పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి, జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరండి

- బర్మా ఫణి బాబు..

**నూజివీడు, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గంలోని జనసేన పార్టీ అభిమానులు జనసేన పార్టీలో క్రియాశీల సభ్యులుగా చేరి 5 లక్షల జీవిత భీమా తో పాటు 50 వేల ప్రమాద బీమా పొందగలరని జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు అన్నారు.. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేది నుంచి 28వ తేది వరకు క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందని నూజివీడు నియోజకవర్గం లోని ప్రతి మండలంలోని గ్రామంలోనూ జనసేన పార్టీ నియమించిన సభ్యత్వ నమోదు వాలంటీర్లతో ప్రతి ఒక్కరూ తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోగలరని బర్మా ఫణి బాబు తెలియజేశారు.. నూజివీడు నియోజకవర్గంలోని జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ సభ్యత్వనమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేసి రాష్ట్రంలోనే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని బర్మా ఫణి బాబు పిలుపునిచ్చారు.. నూజివీడు నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసే వాలంటీర్ల వివరాలు జనసేన పార్టీ ద్వారా సోషల్ మీడియా , వాట్సాప్ గ్రూప్ ల ద్వారా ప్రతి ఒక్కరికి తెలిసేలా చర్యలు చేపడతామని బర్మా ఫణి బాబు అన్నారు..



# మీ చరిత్ర ఏ సీరాతో వ్రాయలో మీరే నిర్దేశించుకోండి

- నూజివీడు డీఎస్పీ : జీ లక్ష్మయ్య

**నూజివీడు జూలై 16 (ఆంధ్రపత్రిక) :** డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, నూజివీ డు డివిజన్ జి. లక్ష్మ య్య ఆర్జీయూకేటీ నూ జివీడు క్యాంపస్ లో పియుసి పూర్తిచేసిన విద్యార్థుల కోసం "మీ చరిత్ర ఏ సిరాతో" అనే అంశం మీద ప్రేరణాత్మక సెక్షన్ ను నిర్వహించారు. ఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా, మీరు ఇక్కడ ఎందుకు ఉన్నారో గుర్తుంచుకోండి. మీరు జ్ఞానాన్ని కొనసాగించడానికి, మీ పరిధులను విస్తరించుకోవడానికి మరియు ప్రపంచంలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి అవసరమైన సాధనాలతో మిమ్మల్ని మీరు సన్నద్ధం చేసుకోవడానికి ఎంపిక చేసుకున్నారు.మీరు గుర్తుంచుకోండి ప్రతి విజయవంతమైన వ్యక్తి ప్రతికూలతను ఎదుర్కొన్నాడు. ఇది మీరు అడ్డం కులను ఎదుర్కొన్నారా లేదా అనే దాని గురించి కాదు, కానీ మీరు వాటిని ఎలా ఎదుర్కోవాలని ఎంచుకు న్నారు. వాటిని నేర్చుకోవడానికి మరియు బలంగా ఎదగడానికి అవకాశాలుగా స్వీకరించండి.ఇక్కడ మీ ప్రయాణం మీరు పాఠ్యపుస్తకాల్లో లేదా ఉపన్యాసాలలో నేర్చుకునే దాని గురించి మాత్రమే కాదు–ఇది అనుభవాల నుండి మీరు పొందే జీవిత పాఠాల గురించి. రిస్క్ తీసుకోండి, కొత్త విషయాలను ప్రయత్నించండి మరియు విఫలమవడానికి బయపడకండి. వైఫల్యం అంతం కాదుబీ అది విజయానికి సోపానం.

దాని నుండి నేర్చుకోండి, స్వీకరించండి మరియు ముందుకు సాగండి.పియుసి ఇంచార్జ్ దుర్గ బాబు మరియు అసోసియేట్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ జ్యోతిర్లాల్ నాయక్ డి.ఎస్.పి జి. లక్ష్మయ్య గారిని శాలువాతో సత్కరించారు.





# ముద్దం నాగేశ్వరావు ప్రధమ వర్ధంతి

**కలిదిండి, జూలై 16, (ఆంధ్రపత్రిక) ;** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పెదలంక గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ముద్దం భోగేశ్వరరావు తండ్రి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శాంతి నగర్ వెళ్లే రోడ్డులోని తమ గృహం వద్ద మంగళ వారం నిర్వహిం చారు. కలిదిండి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు పోకల జోగిరాజు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేనిశ్రీనివాస్ చౌదరి, ముద్దం బుజ్జి ,టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకులు పేటేటి సత్యనారాయణ, కోకా శ్రీనివాసరావు, దున్నబోగేశ్వరరావు, కొల్లాటి సత్యనారాయణ, అల్లూరి సతీష్ రాజు, మోకా రామకృష్ణ, సుబ్బరాజు, అక్కల బోసు లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని కీ"శే"నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# నిత్య పూజా విధానం వల్ల భగవత్ అనుగ్రహం కలుగుతుంది

## బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ డా.చాగంటి కోటేశ్వరరావు నిత్య పూజా విధానం ప్రవచనం

**మచిలీపట్నం జూలై 16 (ఆంధ్రపత్రిక) :** నిత్య పూజా విధానం వల్ల భగవంతుని అనుగ్రహం కలుగుతుందని బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు అన్నారు.స్థానిక గోల్డ్ కన్వెన్షన్ హాల్ సుల్తాన్ నగరం నందు బ్రహ్మశ్రీ పూజ్య గురువులు, ప్రవచన కర్త, శారదా జ్ఞాన పుత్ర, డాక్టర్ చాగంటి కోటేశ్వరరావుచే మంగళ, బుధవారాలు రెండు రోజులు నిత్య పూజా విధానంపై ప్రవచన కార్యక్రమం హిందూ ఐక్యవేదిక వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా మంగళవారం మొదటి రోజు అశేష సంఖ్య లో హిందూ భక్తులు హాజరయ్యారు.చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ పూజా విధానం గురించి సంగ్రహంగా వివరించారు.పాపానికి ఒక ఫలితం,పుణ్యానికి మరో ఫలితం భగవంతుడు ఇవ్వడని, మన కర్మ ఫలలే పాప పుణ్యాలను నిర్ణయిస్తాయ న్నారు. ఏ యుగమందు ఏ ఉపకారం చేయాలో, ఆ ఉపకారాన్ని భగవంతుడు భక్తులకు చేస్తాడన్నారు.





ఉపాసనలన్నీ నడిచే కాలం దక్షిణాయన పుణ్యకాలం అని అన్నారు. నిత్య పూజ గురించి తాను నగరంలో తొలి ఏకాదశి రోజు మాట్లాడటం ఈశ్వర అనుగ్రహం అన్నారు. బుద్ధి కలిగిన ప్రాణి మనిషి ఒక్కడే అని అన్నారు. భక్తులు కోరుకుంటే భగవంతుడు తాను ఉన్నాను అని నిరూపించే సందర్భాలు కోకొల్లలు అని అన్నారు. ప్రేమతో చేసే పరిచర్యలే ఉపచారములు అన్నారు. భగవంతుడు ఉన్నాడు అనడానికి భాగవతుల చరిత్ర నిదర్శనం అన్నారు. దేవాలయం అన్నది లేకపోతే మన మొర ఎవరికి చెప్పుకుంటాం అని అన్నారు. దేశంలో వివిధ రకాల దేవాలయాలు ఉన్నాయన్నారు. స్వయంభూ దేవాలయులు, ప్రాకృతిక దేవాలయాలు, ప్రతిష్టించిన దేవాలయాలు ఇలా పలు రకాల దేవాలయాలు ఉన్నాయి అన్నారు.నేను నేను అన్న ఈ శరీరంలో చర్మము, రక్తము మాంసము, కొవ్వు అస్తి, మేధ, ఉన్నాయన్నారు. భగవంతుడు నిర్ణయం చేస్తే అదే ఆఖరి సారి, ఆఖరి ఆయవవుతుంది అన్నారు. భగవంతుడి అనుగ్రహం లేకపోతే ఎంత సౌఖ్యంతో ఉన్నా మనం కష్టాల్లోకి వెళ్లిపోవచ్చు అన్నారు. భగవత్ అనుగ్రహం నిత్య పూజా విధానం వల్ల లభిస్తుందన్నారు. నిత్య పూజలో మొట్టమొదటిది రక్షణ, రెండవది కృతజ్ఞత ఇమిడి ఉన్నాయన్నారు.భక్తుడికి వచ్చిన కష్టం నుంచి తనను తాను తప్పించుకోవడానికి పూజా విధానం ఉపయుక్తం అవుతుంది అన్నారు. భాగవతం పఠిస్తే భగవంతుని చేరుకున్నట్టే అన్నారు. నిత్య పూజ చేయడం వల్ల కోరిన కోరికలు, భగవంతుని అనుగ్రహం సిద్ధిస్తుందన్నారు. ఆపదలో కాపాడగలిగిన వారినే భగవంతుడు అని పిలుస్తారు అని అన్నారు. మన బుద్ధిని మార్చగలిగిన వారు రక్షించగలిగిన వారు భగవంతుడే అన్నారు. అశేష సంఖ్యలో హాజరైన భక్తులను ఉద్దేశించి చేసిన చాగంటి వారి ప్రవచనం యావన్మందిని విశేషంగా అలరించింది.



# నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఉచిత వాటర్ ట్యాంకు వితరణ



**కలిదిండి, జూలై 16, (ఆంధ్రపత్రిక) :** నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఉచిత వాటర్ ట్యాంక్ వితరణ చేయటం అభినందనీ యమని కలిదిండి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఏలూరు జిల్లా కలిదిండి మండలం పెదలంక గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ముద్దం భోగేశ్వరరా వు, బుజ్జి వారి తండ్రి నాగేశ్వరావు జ్ఞాపకార్థం నూతనంగా ఏర్పాటు చేసిన చేసిన మంచినీటి వాటర్ ట్యాంక్ ను మంగళ వారం నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగిరాజు, శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ నాగేశ్వరావు జ్ఞాపకార్థం వాటర్ ట్యాంకును ఏర్పాటు చేయటం అభినందనీ యమని అన్నారు. లంక గ్రామాల్లోని ప్రజలకు ఈ వాటర్ ట్యాంక్ ప్రజలకు తాగునీటి కోసంఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పేటేటి సత్యనారాయణ, ఒక శ్రీనివాసరావు, టిడిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, అల్లూరి సతీష్ రాజు, మంతెన సుబ్బరాజు, అక్కల బోసు, దున్నబోగేశ్వరరావు, కొల్లాటి సత్యనారా యణ, మోకా రామకృష్ణ, రాజనాల మణికంత పాల్గొన్నారు.

# పీర్ల పండగలో పాల్గొన్న ఎంఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ, జూలై 16, (ఆంధ్రపత్రిక):** మంగళగిరి ని యోజకవ ర్గంలో నులకపేట గ్రా మం నందు జరిగిన నాగుల్ మీ రా పీర్ల పండగ సంధర్భం గా రాష్ట్ర మంత్రి నారా లోకష్ ప్రోత్స లంతో నాగుల్ మీరా పీర్ల పంజా కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ చినఖాసీం, కార్యదర్శి నాసర్ వలి, తాడేపల్లి మండల అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మండల యువత అధ్యక్షు డు నాగేశ్వరరావు, వార్డు అధ్యక్షులు దుబాయ్ మస్తాన్ ,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల19న శుక్రవారం తోటమూలలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్



**తిరువూరు (గంపలగూడెం) (ఆంధ్రపత్రిక) ;** గంపలగూడెం మండలం తోటమూలలో ఈ నెల 19న శుక్రవారంప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో పీవీఎస్ నాగేశ్వర రావు తెలిపారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూ డిశ్రీనివాసరావు ఈ ప్రజా దర్బార్ లోప్రజా సమస్యలను అర్జీల ద్వారా స్వీకరిస్తారని పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ వద్ద జరగాల్సిన ఈ కార్యక్రమం వర్షాల కారణంగా తోటమూలలో ఉన్న ఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో పీవీఎస్ నాగేశ్వరావు తెలిపారు. సంబంధిత ప్రదేశాన్ని మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సమాచారాన్ని మండల ప్రాంతప్రజలు గమనించాలని ఎంపీడీవో పీవీఎస్ నాగేశ్వరావు కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, పెద్ద కొమెర నాయకులు వేముల బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# "మోటార్ వాహన దారులు హెల్మెట్ ధరించవలసిన ఆవశ్యకత గురించి అవగాహన సదస్సు




**విజయవాడ పశ్చిమ, జూలై 16, (ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారిచే నేలపాడులోని హై కోర్టు ప్రాంగణంలో కల హై కోర్టు బార్ అసోసియేషన్ హాలులో న్యాయ వాదులకు "మోటార్ వాహన దారులు హెల్మెట్ ధరించ వలసిన ఆవశ్యకత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు" ఈ కార్యక్రమములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం. బబిత ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారు విడుదల చేసిన తీర్పులోని ఆదేశాలను మరియు హెల్మెట్ ధరించవలసిన ప్రాముఖ్యత గురించి వివరించారు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటీ కార్యదర్శి జి. మాలతి మాట్లాడుతూ కేవలం హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన సుమారు మూడు వేలమంది గత సంవత్సరంలో ప్రాణాలు కోల్పోయారని, ఇది ప్రమాదాల తీవ్రత తెలియచేస్తుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ పరిపాలనాధికారి హెచ్. అమర రంగేశ్వర రావు హెల్మెట్ ధరించక పోవటం వలన జరిగే అనర్థాలు గురించి మాట్లాడారు . ప్రమాదాల్లో కుటుంబములోని ముఖ్యమైన వ్యక్తులను కోల్పోవటం లేదా వైకల్యానికి గురి అవుతారని తెలిపారు. రాష్ట్ర హై కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.చిదంబరం మాట్లాడుతూ పెరుగుతున్న మోటార్ వాహన ప్రమాదాలు మరియు హెల్మెట్ ధరించవలసిన ఆవశ్యకత గురించి వివరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర హైకోర్టు న్యాయవాదులు, హై కోర్టు బార్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణ పరిరక్షణను కాపాడండి



**తిరువూరు జూలై 16 (ఆంధ్రపత్రిక) :** జనశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరువూరు మండలంలో సెంట్రల్ జల శక్తి అభియాన్ నోడల్ ఆఫీసర్ టీం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం నందు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ముష్టికుంట్ల ఫారం పాండ్, కమ్యూనిటీ సోక్ పిట్, ఎరుకపాడు గ్రామపంచాయతీ నందు రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంపకం, చౌటపల్లి గ్రామపంచాయతీ నందు మినీ అమృత సరోవర్, లక్ష్మీపురం గ్రామపంచాయతీ నందు అమృత సర్వర్ కాకర్ల గ్రామపంచాయతీ నందు ఎమ్ఐ ట్యాంకును పరిశీలించి మొక్కలు నాటడం జరిగినది పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించుచున్నారని చాలా సంతోషకరంగా ప్రజలకు ఉపయోగకరమైనవిగా ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ.ఆర్. మాధవ రావు సెంట్రల్ నోడల్ ఆఫీసర్, కుమారి.రేష్మ పిళ్ళై -టెక్నికల్ ఆఫీసర్ , శ్రీమతి.జె.సునీత ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా, ఏపిడి పార్థసారథి, ఎంపీడీవో పి.వి.యస్.నాగేశ్వరావు , ఏపీవో మున్ని, జడ్పిటిసి సభ్యులు , ఎంపిటిసి సభ్యులు గ్రామ సర్పంచులు , గ్రామస్తులు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంకర ట్రాక్టర్ బోల్తా కొట్టిన సంఘటనలో, డ్రైవర్ అక్కడికక్కడే మృతి

**తిరువూరు (గంపలగూడెం) జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** కంకర ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఇది పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మంగళవారం సాయంత్రం. శ్రీలక్ష్మి స్టోన్ క్రషర్ నుండి ట్రాక్టర్ లో కంకర నింపుకొని గంపలగూడెం వైపు వెళుతుండగా వినగడప రైస్ మిల్ సమీపాన ఉన్న చప్టా వద్ద కంకర ట్రాక్టర్ బోల్తా కొట్టి వాగులో పడిపోయింది. వెంటనే స్థానికుల సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు తిరువూరు మండలం రోలు పడి గ్రామానికి చెందిన బండి సతీష్ (41) అనే వ్యక్తిగా పోలీసులు గుర్తించారు శవాన్ని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు గంపలగూడెం పోలీసులు తెలిపారు.



## ప్రమాదాలకు నిలయంగా మారిన

# గుంతల రోడ్డు

## పట్టించుకోని అధికారులు

*తిరువూరు బస్టాండ్ ఔట్ గేట్ నుంచి సూర్యా రెస్టారెంట్ కి వెళ్లే రహదారి, టిడిపి కూటమి ప్రభుత్వమైన మరమ్మత్తులు చేయించాలని తిరువూరు భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్*

**తిరువూరు జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** గడిచిన ఐదేళ్లలో వైసిపి పాలనలో రోడ్లపై తారువేసిన పాపాన పోలేదని సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా అన్నారు. కనీసం మరమ్మత్తులకు పైసా విడుదల చేయలేదని దీంతో రోడ్లు అధ్వానంగా మారాయని అన్నారు. అడుగు అడుగున గుంతలతో ,గత పాలకుల పాపం రోడ్డుకు శాపంగా మారిందని ప్రయాణికులకు వాహన చోదకులకు నరక యాతనగా మారిందని అన్నారు. సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వర్షపు నీరు గుంతలలో నిలవడం వలన ఇప్పటికే అనేకమంది గుంత ఏదో రోడ్డు ఏదో తెలియక ద్విచక్ర వాహనాల పై నుండి కింద పడి గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలోనైనా తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేటు నుంచి సూర్యా రెస్టారెంట్ వరకు ఉన్న రోడ్డును తాత్కాలికమైన మరమ్మత్తులైన చేపట్టాలని చేయించాలని కోరారు.వర్షాభావ కారణంగా రోడ్లమీద నిలిచిన నీటిలో డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ చల్లి, దోమల మందులు పిచికారి చేసి ప్రజలను విష జ్వరాల భారీ నుంచి కాపాడాలని మున్సిపల్ అధికారులకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, బాణాల అశోక్, అయినాల ముత్తయ్య, పల్లపు మురళి, పాలకుర్తి సునీల్, నరసింహ, మాదాసు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు




# వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు

## డి.ఎం.హెచ్.ఓ సుహాసిని

### జ్వరాల నివారణకు వైద్య శిబిరాలు ఏర్పాటు

### జిల్లా వైద్యాధికారిణి సుహాసిని వెల్లడి

**ఎ.కొండూరు జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** జ్వరాల నివారణకు ఎ.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎ.కొండూరు, పాత కొండూరు గోపాలపురం, మాధవరం తదితర ప్రాంతాల్లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు పర్యవేక్షణలో ప్రతి రోజూ ఆరోగ్య బృందాలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎం. సుహాసిని వెల్లడించారు. మంగళవారం ఎ.కొండూరు బాలికోన్నత పాఠశాలలో మండల సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎ.కొండూరు ,పాతకొండూరులో13, వైద్య బృందాలు, గోపాలపురం లో 2,మాధవరంలో 2 టీంలను నియమించి ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం కేసులకు రక్త పూతలు సేకరించి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఇళ్లలో,ఇంటి చుట్టుపక్కల ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఇళ్లలో దోమ తెరలు వాడాలని,దోమ కాటుకి గురికాకుండా శరీరం అంతా కప్పే విధంగా దుస్తులు ధరించాలని,మస్కిటో క్వాయిల్స్ వాడాలని, వైద్యుల సూచనలు పాటించాలని, గ్రామాలలో మైక్ ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోనివీధులలో బ్లీచింగ్ చెల్లించటం జరుగుతుందని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పై గ్రామాల్లో లార్వా కనుగొనడానికి 6 బృందాలు పనిచేస్తున్నాయని, అలో ఆయిల్ నీటి నిల్వలలో చల్లడం జరుగుతుందనన్నారు. ఎ.కొండూరు,పాత కొండూరు,మాధవరం లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోవైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పి.హెచ్.సిలో తిరువూరు సి.హెచ్.సి లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.అదేవిధంగా 108 అంబులెన్స్ ను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. దోమలు పెరుగుదల క్రమం, లార్వా పెరుగుదల, లార్వా నాశనం చేయు విధానం, లార్వా గుర్తించడం, నీటి ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు వాటి నియంత్రణ లో సచివాలయం సిబ్బంది భాధ్యతలు వంటి తదితర అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుహాసిని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, ఏపిడిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర,ఈవో. పి .ఆర్. డి ఇన్చార్జ్ యం.పి.డి.ఓ శ్రీ కృష్ణ పరమాత్మ,వైద్యాధికారులు డా.శ్రీనివాస్,డా.దివ్య,డా.పవన్, అసిస్టెంట్ మలేరియా అధికారి సూర్య నాయక్, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, సబ్ యూనిట్ అధికారులు,బాబువలీ, పర్యవేక్షకులు మురళీ, ఏ.ఏన్.ఏంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజానికి ఎల్లప్పుడు సహకరిస్తాం!

## కాలుష్య రహిత సమాజానికి తోడ్పడుదాం

## ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్

**విజయవాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక) ;** విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ ను సఫాయి కర్మచారి అసోసియేషన్ అండ్ ట్రీస్ గ్రూప్ వారు మంగళవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలో గల ఇంచార్జ్ కమిషనర్ గారి చాబర్లో కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వారు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని, అందుకు అనుమతి ఇవ్వమని కోరారు. అసోసియేషన్ తరపున వారు 2200 యువతి యువకులతో కలిసి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆర్గానిక్ పద్ధతిలో 15 లక్షల ఫలాల మొక్కలను నాటే విధంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ ప్లాస్టిక్ రహిత సమాజానికి ఎల్లప్పుడూ విజయవాడ నగరపాలక సంస్థ సహకరిస్తుందని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వారు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. యువతీ యువకులు ఇందులో భాగస్వాములు అవుతూ మొక్కలను నాటడం వల్ల కాలుష్యం రహితమైన సమాజానికి తోడ్పడడంలో ఒక అవకాశం అని అన్నారు. ఈ సమావేశంలో సఫాయి కర్మ చారి అసోసియేషన్ అండ్ ట్రీస్ గ్రూప్ స్టేట్ ప్రెసిడెంట్ బండి కాలేశ్వర్ రావు, కోఆర్డినేటర్ మురళి, సెక్రటరీ దుర్గారావు, సభ్యులు ఫిలిప్స్ కారంగి, కొమర వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.



# పెడన రైల్వేస్టేషన్లో రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**పెడన 16 జూలై (ఆంధ్రపత్రిక) ;** పెడన రైల్వే స్టేషన్ వద్ద రైలు ఢీకొని వ్యక్తి మృతి, మృతి చెందిన వ్యక్తి పక్కన ఒక బ్యాగ్ కూడా ఉంది ఈ వ్యక్తి వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చు అని స్థానికులు చెబుతున్నారు పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని రైల్వే పోలీసులకు సమాచారం అందించారు ఈ వ్యక్తి ఎవరు అనేది ఇంకా తెలియాల్సి ఉంది.



# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, జులై 16 (ఆంధ్రపత్రిక):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజయవాడలోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆయనను ఎమ్మెల్యే గళ్ళా మాధవి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను మరియు ప్రధాన సమస్యలైన రోడ్లు డ్రైనేజీ సమస్యల నివేదికలను మంత్రి నారాయణ ముందు ఉంచారు. గత వైసిపి పాలకుల ధన దోపిడి కారణంగా నగరంలో అభివృద్ధి కుంటుపడిందని , ఒక పనిని ఏళ్ల తరబడి కొనసాగిస్తున్నారని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి తీసుకువెళ్లారు. నగరంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉన్నదని గత సంవత్సరం అనేక డయేరియా కేసులు మరియు మరణాలు సంభవించాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థలను చక్కదిద్దడానికి అవసరమైన అధునాతన మిషిన్లను మరియు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచటమే మార్గమని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. అదేవిధంగా నగరంలో ఎప్పటినుండో నిలిచిపోయిన పీకల వాగు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిని మొదటి ప్రాధాన్యత కింద తీసుకొని పీకలవాగుకు మరమ్మత్తుల నిర్వహించి అవసరమైన చోట్ల చెప్టాలు సైడు గోడల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా నగరంలో వీధికుక్కల బెడద ఉన్నదని మంత్రి దృష్టికి గళ్ళా మాధవి తీసుకెళ్లారు. గళ్ళా మాధవి చెప్పిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం



**బాపట్ల,జులై 16 (ఆంధ్రపత్రిక) :** పర్యావరణ పరిరక్షణకు.. వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బాపట్ల సమగ్ర శిక్ష ఏ పీ సీ, డెప్యూటీ కలెక్టర్ ఎం.వి సుధాకర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన 'అమ్మపేరిట మొక్క "కార్యక్రమం లో భాగంగా బాపట్ల సమగ్ర శిక్ష కార్యాలయం ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంవల్ల పర్యావరణ అనుకూలతగా ఉంటుందని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి.. ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉంటుందన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఈ వన మహోత్సవమ్ కార్యక్రమం ను రాష్ట ప్రభుత్వాలు ప్రతి పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నాటిన మొక్కల పరిరక్షణకు తగిన ఏర్పాట్లు చేసి మొక్కలన్నీ బ్రతికే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అమ్మపేరిట మొక్కలు నాటే కార్యక్రమం కు సంభందించి ఆయా పాఠశాలలకు సమగ్ర శిక్ష వారి ద్వారా జామ, ఉసిరి, నేరేడు తదితర ద్వారా మొక్కలు పంపుతున్నామని ఈ అవకాశాన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది వినియోగించు కోవాలన్నారు. విద్యార్థుల తల్లులచే విస్తృతంగా మొక్కలు నాటిచ్చేవిధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బాపట్ల సమగ్ర శిక్ష ఏ ఎం ఓ డాక్టర్ బి. మోసెస్. ఈ. ఈ ఏ. నాగజ్యోతి. సీఎంఓ శ్రీనివాస్. ఏ ఎస్ ఓ శ్రీనివాస్. బాపట్ల, కర్లపాలెం, చీరాల సి. ఆర్. ఎం. టి.లు,బాపట్ల సమగ్ర శిక్ష కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# క్లిష్టమైన కేసుల ఛేదించటంలో పోలీస్ అధికారుల సహకారం అమోఘం

## బాపట్ల జిల్లా నాకు ఎంతో ప్రత్యేకం



**బాపట్ల జూలై 16 (ఆంధ్రపత్రిక) :** కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో మొట్టమొదటి ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన వకుల్ జిందాల్ తనదైన శైలిలో జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించి జిల్లా ప్రజల మన్ననలు పొందారు. బదిలీపై విజయనగరం ఎస్పీగా వెళుతున్న సందర్భంగా సోమవారం ఆయనకు ఘన వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఎస్పి పని తీరు ,తమను ముందుకు నడిపించిన విధానం పై మాట్లాడారు.జిల్లాలో నాటుసారాను కట్టడి చెయ్యడంలో, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో సఫలీకృతుడైనారనీ అన్నారు. అత్యుత్తమ ప్లానింగ్ తో క్లిష్టమైన కేసులను సైతం 24 గంటలలోనే ఛేదించడంలో దిట్టగా పేరు పొందారు. నూతన జిల్లాలో పోలీస్ సిబ్బంది కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏ.ఆర్ కార్యాలయం, ఎమ్.టి కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్, డాగ్ కన్నెల్ భవనం, సీసీఎస్ స్టేషన్, వాటర్ ప్లాంట్, అల్పాహార క్యాంటిన్, గార్డ్ రూమ్ లను ఏర్పాటు చేసారన్నారు.. జిల్లాలో అందించిన సేవలకు డీజీపీ కమెండేషన్ డిస్క్ గోల్డెన్ అవార్డు, డీజీపీ కమెండేషన్ డిస్క్ సిల్వర్ అవార్డు లు పొందారు. జిల్లాలో సుమారు 2 సంవత్సరాల 4 నెలల పాటు విశేష సేవలు అందిం చారన్నారు.జిల్లాలోని పోలీసు అధికారులు ఎస్పీ సారధ్యంలో వారు నిర్వహి ంచిన విధులు, కేసులు చేదించడంలో ఎస్పీ అందించిన తోడ్పా టు, నూతన జిల్లాను పాత జిల్లాలకు ధీటుగా పోలీస్ శాఖకు కావలసిన అన్ని విభాగాలను ఏర్పాటు చేసిన తీరు, ప్రతి విషయంలోను ముందుచూపుతో ఆలోచించి క్లిష్ట సమయాలలో ఎలా వ్యవహరించాలో దిశ నిర్దేశం చేసే విధానం తదితర విషయాల గురించి వారి అనుభవాలు పంచుకున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తన సుదీర్ఘ అనుభవంలో డైనమిక్ గా విధులు నిర్వహించే అధికారులతో పనిచేయటం చాలా అరుదని, అలాంటి అధికారి వద్ద విధులు నిర్వహించే అవకాశం కలిగిందని తెలిపారు. శాంతి భద్రతలు పరిరక్షించే విషయంలో, ఎన్నికల విధుల సమయంలో, సమస్యాత్మక విషయాలను సున్నిత దృక్పథంతో పరిష్కరించే విధానం ఒక అధికారిగా ఎస్పీ గొప్ప లక్షణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచల నం సృష్టించిన ఈపురుపాలెంలో జరిగిన మహిళ అత్యాచారం, హత్య కేసును 36 గంటల్లోనే చేదించి లెజెండరీ ఆఫీసర్ గా బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచారని కొనియాడారు.విజయనగరం ఎ.పి.ఎస్.పి బెటాలియన్ కమాండెంట్, ఎస్పీ గారి సతీమణి మలిక గర్గ్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచి స్తారని, ఒక సమస్య ఎదురైనప్పుడు దాని పర్యవసానాలు ఏ విధంగా ఉంటాయి, ఆ సమస్యను అధిగమించడానికి ఏ విధంగా వ్యవహరించాలి అనే విషయాలను క్లుప్తంగా ఆలోచించి దానిని సమర్థవంతంగా అమలు చేస్తారని, తద్వారా ఎన్నో శాంతి భద్రతల సమస్యలను సునాయాసంగా పరిష్కరించగలిగారన్నారు. వృత్తిపరమైన జీవితానికి, కుటుంబానికి సమాన ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది కూడా తమ యొక్క వ్యక్తిగత జీవితానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వకు ల్ జిందాల్ మాట్లాడుతూ 2022 ఏప్రిల్ 3న నూతన బాపట్ల జిల్లాకు మొట్టమొదటి ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. అప్పటి నుండి పోలీస్ శాఖకు అవసరమైన కనీస సదుపాయాలను గుర్తించి వాటిని ఒకదాని తర్వాత ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాపట్లలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ ను ఆధునీకరణ చేసి ఏఆర్ కార్యాలయానికి, ఎం టి. విభాగానికి కేటాయించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి మంచినీటి కొరతను తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ గ్రౌండ్ ను, క్యాంటీన్ లను, వెదుళ్ళపల్లిలో నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ లలో సి.సి.ఎస్. కార్యాలయాన్ని, జాగిలాల కొరకు కెన్నెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాత జిల్లాలకు దీటుగా బాపట్ల జిల్లాలో ప్రస్తుతం పోలీస్ శాఖకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నెలలోనే రేపల్లె రైల్వే స్టేషన్లో మహిళపై అత్యాచార ఘటన చోటు చేసుకుందని, దానిని సవాలుగా తీసుకొని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. సూర్యలంక సముద్రతీరంలో గతంలో వరుస ప్రమాదాలలో అనేక మంది చనిపోయారని దానిని గమనించి సముద్రతీరంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సూర్యలంక సముద్రతీరంలో ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోలేదన్నారు. గజ ఈతగాళ్లు వివిధ ప్రమాదాలలో సముద్రంలో కొట్టుకు పోతున్న సుమారు 64 మంది యాత్రికుల ప్రాణాలను కాపాడినారని తెలిపారు.జిల్లాలో గతంలో నాటు సారా తయారీ విక్రయాలు అధికంగా వుండేవని కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని తరచు రైడ్ లు నిర్వహిస్తూ, నాటుసారా విక్రయించే వారిపై, తయారు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, అంతేకాకుండా పద్ధతి మార్చుకొని 14 మందిపై పిడి చట్టం ప్రయోగించడం జరిగిందన్నారు. నాటు సారానే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం ద్వారా జిల్లాలో నాటు సారా తయారీ, విక్రయాలను కట్టడ చేయగలిగామన్నారు.రోడ్డు ప్రమాదాల వలన సంభవించే మరణాలను కట్టడి చేసేందుకు రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి ఆ ప్రదేశాలలో వాహన వేగాలను తగ్గించడానికి స్పీడ్ బ్రేకర్స్, స్టాపర్స్, డ్రమ్స్, రేడియం స్టిక్కరింగ్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేయడమే కాక, వాహనదారులకు చోదకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికలలో జిల్లాలో చెదురు మోదురు ఘటనల మినహా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించగలిగామన్నారు. ఎన్నికల కోసం రూపొందించిన "సమర్థ్" మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఈ యాప్ రూపకల్పనలో బాపట్ల జిల్లా ఐటి విభాగం కృషి ఉందని తెలిపారు.

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన చీరాల నియోజకవర్గంలోని ఈపురుపాలెం గ్రామంలో మహిళను అత్యాచారం చేసి అనంతరం హత్య చేసిన కేసులోని ముద్దాయిలను 36 గంటలలోపే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులోని ముద్దాయిలను అరెస్టు చేయడానికి జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేసినారని తెలిపారు.జిల్లాలోని పోలీస్ అదికారులు వారికి అప్పగించిన విధులు నిబద్ధతతో నిర్వహించడం వల్లనే జిల్లాలో శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించగలిగామని ఎస్పీ తెలిపారు. అనంతరం పోలీస్ అదికారులు జిల్లా ఎస్పీ దంపతులను, ఎస్పీ గా తల్లిదండ్రులను దుశ్శాలువలతో, గజమాలతో ఘనంగా సత్కరించుకున్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా మోహర్రం వేడుక



**వేటపాలెం, జూలై 16 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం మండలంలో మోహర్రం వేడుకలు మతసామరస్యానికి ప్రతీక అయిన హాజరత్ మొహమ్మద్ (స) వారి మనవడు హాజరత్ ఇమమే హుస్సేన్ ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారి జ్ఞాపకార్థం జరుగుతున్న మోహర్రం పండగ. ఈ వేడుకలలో భాగంగా మంగళవారం 9వ రోజు పురస్కరించుకుని హాజరత్ అలీ జ్ఞాపకార్థం ఊరేగింపు నిర్వహించారు. భక్తుల్లో మొక్కుబడులు ఉన్న పలువురు భక్తిశ్రద్ధలతో పీర్లను దర్శించుకొని మొక్కులు సమర్పించుకుంటారు. పీర్ల చావిడిలో స్వామి వారికి ఫతేహ ఖాని జరిపి ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమంలో మొల్లా ముజావార్లు కమిటీ సభ్యులు మొల్లా కరిముల్లా, ఖాదర్ సుల్తాన్, మొల్లా అక్రముల్లా, హబీబుల్లా, అక్బర్, షేక్ సంధాని సాహెబ్ చిష్తి ఉల్ ఖాదరి, అయ్యూబ్, జమాల్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శైలజా కుటుంబానికి న్యాయం చేయాలి నిందితులను ఉరి తీయాలి

## బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షులు నడ్డి నాగమల్లేశ్వరి



**గుంటూరు , జులై 16( ఆంధ్రపత్రిక ):** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెంలో సోమవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మరణించిన శైలజాకు న్యాయం చేయాలని చేబ్రోలు కి చెందిన 8వ తరగతి విద్యార్థిని శైలజ అనుమానస్పద మృతికి స్పందించి గుంటూరు మహిళా మోర్చా అధ్యక్షులు నడ్డి నాగమల్లేశ్వరి ఆధ్వర్యం లో మహిళా మోర్చా ఉపాధ్యక్షులు సైదా రాణి కోశాధికారి డాక్టర్ స్రవంతి కార్యదర్శి మహాలక్ష్మి బాధితురాలి కుటుంబ సభ్యులను గుంటూరు జి జి హెచ్ మార్చురి నందు పరామర్శించడం జరిగింది మరియు ఈ ఘటన గురించి వారు వాకబు చెయ్యటం జరిగింది. శైలజ మేనత్త నిందితుణ్ణి త్వరగా పట్టుకొని తమ బిడ్డ మరణానికి కారణమైన అతన్ని ఉరి తెస్తే గాని మాకు న్యాయం జరిగినట్టు గా భావించం అని ఆవేదన వ్యక్తం చెయ్యగా నాగ మల్లేశ్వరి వారికి సత్వరం న్యాయం జరిగే లా తమవంతు ప్రయత్నం చేస్తాం అని ఓదార్చినారు..

# రైతులకు పాడిపంటలు మ్యాగజైన్ అందజేత



**వేటపాలెం, జూలై 16 (ఆంధ్రపత్రిక):** మండలంలోని పాపాయిపాలెం గ్రామ రైతులకు పాడిపంటలు మ్యాగ్జిన్ మంగళవారం అందించడం జరిగిందని వేటపాలెం వ్యవసాయ అధికారి డాక్టర్ ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ మ్యాగజిన్ లో వ్యవసాయం ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సంబంధించిన రైతుల సమాచారాలు, రైతులు పంటలో చేయవలసిన పద్ధతులు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు, జూలై మాసంలో రైతులు చేయవలసిన పనులు గురించి అవగాహన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మ్యాగ్జిన్ కావలసిన రైతులు సంవత్సరం చందా కింద 300 రూపాయలు కడితే రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వినయ్, రైతులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ పై ప్రథమ సంస్థ సెమినార్




**వేటపాలెం, జూలై 16 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల్లో స్కిల్ డెవలప్మెంట్ ఎలా పెంపొందించుకోవాలి అనే అంశంపై ప్రథమ్ సంస్థ సభ్యులు పి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు చిన్నప్పటి నుండి చేసే పనిలో పూర్తి అవగాహన కలిగి సులభతరంగా చేసే విధంగా స్కిల్ అలవరచుకోవాలని అన్నారు. మన ఇంటిలో అవసరమయ్యే ఎలక్ట్రికల్, కార్పెంటరీ తదితర చిన్న చిన్న పనులపై అవగాహన ప్రతి విద్యార్థికి చదువుకునే దశ నుంచే తెలిసి ఉండాలన్నారు. అనంతరం పివి రామారావు మాట్లాడుతూ స్కిల్స్ రెండు రకాలని ఒకటి సాఫ్ట్ స్కిల్ అయితే రెండోది హార్డ్ స్కిల్ అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివే విధానంలో స్కిల్ పెంపొందించుకొని భవిష్యత్తులో అద్భుతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో జయమ్మ, ఝాన్సీ లక్ష్మి, కోటేశ్వరమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆర్. వి. ఆర్. అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



**గుంటూరు, జులై 16( ఆంధ్రపత్రిక ):** నూతన పరిశోధనలు నాణ్యతతో కూడిన బోధన సరళకి సులభతరం అవుతుందని ఆర్ వి ఆర్ అండ్ జె సి కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొ న్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పొందూరి శివప్రసాద్ కు విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ, బెల్గావి, డాక్టరేట్ ప్రధానం చేసింది. అధ్యాపక వృత్తిలో 16 సంవత్సరాల అనుభవం గడించిన శ్రీ పొందూరి శివప్రసాద్ మిల్లి డిగ్రీ ఎస్టిమేటర్ ఫర్ స్పేస్ సిగ్నల్స్ ఆన్ FPGA అనే అంశంపై జరిపిన పరిశోధనకు పీహెచ్డీ ప్రధానం చేశారు. ఈ అంశంపై రాసిన నాలుగు పరిశోధన పత్రాలు పలు అంతర్జాతీయ జనరల్ లోను మరియు అంతర్జాతీయ సదస్సులోనూ సమర్పించబడినవి. ఈ పరిశోధనకు ఎమ్మెస్ రామయ్య ఇంజనీరింగ్ కాలేజ్ బెంగళూర్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఆచార్య వి ఆనంది పర్యవేక్షరాలుగా మరియు డాక్టర్ పి.సత్యనారాయణమూర్తి, సహాయ పర్యవేక్షకుడిగా వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టాను పొందిన పొందూరి శివప్రసాద్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ అభినందించారు.తమ కళాశా లలో పీహెచ్డీ కలిగిన స్టాఫ్ మొత్తం 140 మంది ఉన్నారని తమ కళాశాలలోని అధ్యాపక బృందం చేసే పరిశోధనలకు కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుందని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండప్రోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. అభినందనలు తెలిపిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్‌బీ కళాశాల అకాడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కే రవీంద్రబీ కళాశాల ఫైనాన్స్ డైరెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వి శ్రీనివాసరావు మరియు ఈసీఈ విభాగ అధిపతి డాక్టర్ టి రంగబాబు తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాలు జరక్కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



**బాపట్ల,జూలై 16 (ఆంధ్రపత్రిక):** పరిశ్రమలలో ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగింది.బాపట్ల జిల్లాలోని ప్రధాన ఫ్యాక్టరీలను అధికారులు తనిఖీలు చేసి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇటీవల విజయవాడలోని అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడంతో ప్రమాదాలపై ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ఫ్యాక్టరీల భద్రతపై తనిఖీ చేయాలని జీఓ నెంబర్ 79ని విడుదల చేసిందన్నారు. ఆ మేరకు జిల్లాలో కాటన్, ఆక్వా, మిర్చి ప్రాసెసింగ్ చేసే తదితరమైన ఫ్యాక్టరీలలో అమోనియం వినియోగించే ఫ్యాక్టరీలు19 ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజలకు నష్టం జరగకుండా వాటిని తనిఖీలు చేసి భద్రతపై నివేదిక పంపాలన్నారు. ఏ ఫ్యాక్టరీలోనూ ప్రాణహాని జరగరాదని హెచ్చరించారు.

ప్రమాద సంఘటనలకు తావు ఇవ్వరాదన్నారు. చట్టం పరిధిలోనే ప్రతి ఒక్క అధికారి పనిచేయాల్సి ఉందన్నారు. 15 రోజుల్లో తనిఖీలు చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. నిబంధనల ప్రకారం ఫ్యాక్టరీల ఏర్పాటు, నిర్వహణ ఉందా లేదా అనే అంశాలను పరిశీలించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణమే చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి నడుచుకోవాల్సి ఉందన్నారు. ప్రమాదాలకు కారకాలు, నిర్లిప్తత, రక్షణ చర్యలు లేకపోతే నివేదికలో స్పష్టంగా పొందుపరచాలన్నారు. ముందుగా ప్రమాదాలు పసిగట్టి నివారణకు తీసుకోవలసిన చర్యలపై యాజమాన్యానికి, సాంకేతిక నిపుణులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ జీవోను అనుసరించి జిల్లాలోని ఫ్యాక్టరీలన్నింటిని ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, పరిశ్ర మల శాఖ జిఎం వై కృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జి రాఘవరెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ చీఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ బ్రాయిలర్ తనిఖీ అధికారి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఎలక్ట్రికల్ డి ఈ గీత, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివ ప్రసాద్, పాల్గొన్నారు.

# జర్మన్ "మేక్థాన్ 2024"లో వివా విద్యార్థులు




**గుంటూరు , జులై 16( ఆంధ్రపత్రిక ):** జర్మనీలోని న్యూరెమ్బర్గ్ కు చెందిన ప్రతిష్టాత్మక ఓ.హెచ్.ఎమ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఇంటర్నేషనల్ స్టూడెంట్ మేక్థాన్ 2024 " కార్యక్రమానికి 13 మంది వివా ది స్కూల్ విద్యార్థులు హాజరయినట్లు వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. భారతదేశం మరియు జర్మనీల మధ్య పరిశోధనా కార్యకలా పాలను రూపొందించేందుకు విద్యార్థులలోని సృజనాత్మకత, సమ స్య పరిష్కారాల నైపుణ్యాల పెంపు, సాంస్కృతిక మార్పిడి కొరకు జులై 8న జర్మనీలో ప్రారంభించిన ఇంటర్నేషనల్ స్టూడెంట్ మేక్ థాన్ 2024 నందు వివా ది స్కూల్ కుచెందిన 13 మంది విద్యార్థులు, జర్మనీకు చెందిన మార్టిన్ బెహమ్, ఆల్ బెర్ట్ డ్యూరర్ స్కూల్ కుచెందిన 13 మంది విద్యా ర్థుల కలయికతో మూడు బృందాలు ఏర్పడి మేకథాన్ నందు సైన్స్ ఆవిష్కరణలు చేపట్టారని వివరిం చారు. జర్మనీలోని డచస్" మ్యూజి య ం వేదికగా బవారియా, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ మట్టర్ ఓల్ఫ్ గ్యాంగ్ సమక్ష ంలో ఇంటర్నేషనల్ స్టూడెంట్ మేక్థాన్ 2024 నందు ప్రొఫెసర్ బెర్నార్డ్ కాస్లర్ ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొ ందించిన సైన్స్ నమూనాలు పల్స్ పెడల్, ఏకోమోషన్, గైడింగ్ గేజ్ లను ప్రదర్శించి వాటి పనితీరును వివరించి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. విద్యార్థులు విదేశీ విద్యార్థులతో కలసి ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా పూర్తిగా భిన్నమైన నేపథ్యంనుండి వచ్చిన వారితో విభిన్న ఆలోచనలు, సాంప్రదాయాలు మరియు జ్ఞానాన్ని పంచుకోవచ్చు అని తెలిపారు.

మేక్ థాన్ నందు సైన్స్ నమూనాలతో ఆకట్టుకున్న బృంద సభ్యులైన విద్యార్థులను సైన్స్ టీచర్ వై.ప్రసాదరావు, ఐబి హెడ్ ఏ.కె మాధవిను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ సిహెచ్. సరళ, డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.శ్రీనివాసరావు అభినందించారు.

## టీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి నియామకం



- 2005 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి వెంకయ్యచౌదరి
- వెంకయ్యను డిప్యుటేషన్‌పై పంపేందుకు కేంద్రం ఆమోదం

**అమరావతి,జూలై 15 (ఆంధ్రపత్రిక):** తిరు మల తిరుపతి దేవస్థానం జేఈవోగా 2005 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధి కారి వెంక య్య చౌదరి నియమితులయ్యారు. డిప్యూటేషన్‌పై ఏపీలో మూడేళ్ల పాటు పనిచే యను న్నారు. వెంకయ్య చౌదరిని డిప్యూటే షన్‌పై ఏపీకి పంపేందుకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఆమోదం తెలిపింది.

# ఎపిలో మహిళలకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

ఈ హామీ అమలు సాధ్యాసాధ్యాల్ని అధ్యయనం చేసి ప్రభు త్వానికి నివేదిక ఇచ్చారు. దీని ప్రకారం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..ఏపీలో కూటమి ఎన్నికల హామీ మేరకు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజేసే ఓ పోస్టర్‌ను రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇవాళ ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో మరో సంక్షేమ నిర్ణయం అంటూ ఈ వివరాల్ని వెల్లడించారు. దీంతో ఇప్పటికే అనుకుంటున్నట్లుగా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం నిర్ణయాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు స్పష్టమైంది.

# కెసిఆర్ పిటిషన్‌పై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ జడ్జిని మార్చాలని సుప్రీం కోర్టు సూచించింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచిం చింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ని సుప్రీంకోర్ట్ ధర్మాసనం కోరింది. మెరిట్స్‌పైన జస్టిస్ నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వెల్లడించడంతో ఆయనను కొనసాగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా విద్యుత్ కమిషన్ జడ్జిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు కొత్త జడ్జి పేరును వెల్లడిస్తామన్న ప్రభుత్వ తరపు న్యాయవాది సిం ఘ్వీ సుప్రీంకోర్టుకు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ విచారణ జరిపారు. కేసీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో పరిధిని అతిక్రమించారని, ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని రోహత్గి వాదనలు వినిపించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశామని, మార్కెట్ రేట్ కంటే తక్కువగా యూనిట్ రూ. 3.90లకు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. 'నేను మాజీ ముఖ్యమంత్రిని. ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక సార్లు ఆర్టీఐ వేశారు. ఇది కక్ష సాధింపు చర్య. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారు. కమిషన్ ఛైర్మన్ మీడియా సమావేశం పెట్టి మరీ చెప్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నారు' అని చెబుతున్న కేసీఆర్ వాదనలను ముకుల్ రోహత్గీ వినిపించారు

# గతంలో భారీ అవినీతి

(మొదటిపేజీ తరువాయి)

రామప్రసాద్‌రెడ్డి అన్నారు. వీటిలో కీలక పాత్ర నా టి వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలదేనని ఆరోపించారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి 3 వేల ఎకరాలు దోచుకున్నారన్నారు. తితిదే మఠాల భూములనూ పెద్దిరెడ్డి కుటుంబం వదల్లేదని ఆరోపించారు.

# రాజధాని అమరావతికి కొత్త కళ

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ మూడు రాజధానుల ప్లాన్‌తో వెనక్కి వెళ్లిపోయాయి. ఇప్పుడు తిరిగి మళ్లీ అమరావతి బాట పడుతున్నాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్‌కు టీడీపీ కీలకంగా మారిన నేపథ్యంలో చంద్రబాబు ప్రతిపాదనలకు ఆఘమేఘాల మీద ప్రధాని మోడీ ఆమోదం తెలుపుతున్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా అమరావతి రాజధానిలో తమ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. దీంతో అమరావతిలో ఈ సంస్థ కోసం అప్పటి టీడీపీ సర్కార్ రెండెకరాలు స్థలం కూడా నామమాత్రపు ధరకు లీజుకు ఇచ్చింది. అయితే ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి రాగానే కేంద్రం ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకుని మౌనంగా ఉండిపోయింది. ఇప్పుడు కూటమి సర్కార్ రాకతో మళ్లీ ఈ సంస్థతో సీఆర్డీయే జరిపిన సంప్రదింపులు ఫలించాయి. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండే జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జడ్ఎస్ఐ) ప్రాంతీయ కార్యాలయాన్ని త్వరలో అమరావతి రాజధానిలోని రాయపూడి పంచాయతీలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ముందుకొచ్చారు. ఈ మేరకు సీఆర్డీయేతో సంప్రదింపులు జరపడమే కాకుండా డబ్బులు కూడా చెల్లించి బిల్డింగ్ ప్లాన్ సమర్పించింది.త్వరలో సీఆర్డీయే దీనికి ఆమోదం తెలిపితే కార్యాలయం ఏర్పాటుకు వేగంగా అడుగులు పడనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న నేపథ్యంలో వివిధ జంతుజాతుల మనుగడపై అధ్యయనాలు చేసే జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయం రాక శుభసూచికం కానుంది.

# జైలులో కవితకు అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతోపాటు ఆస్పత్రి సూపరిండెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢిల్లీకి వెళ్లాలా..? వద్దా..? అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు.. టీవీలు, సోషల్ మీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

# ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

(మొదటిపేజీ తరువాయి)

స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జల్లెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

# 21న అఖిలపక్ష సమావేశం..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ గైర్హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. జులై 21న ఆ పార్టీ అమరవీరుల దినోత్సవంగా పాటిస్తున్నందున తమ ప్రతినిధులు ఈ భేటీకి హాజరుకావడం లేదని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 22న మొదలై ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయి. జులై 23న పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది.ఇటీవల కొత్తగా ఏర్పాటైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి దాదాపు వారం రోజుల పాటు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో ఉభయసభల్లోనూ అధికార, విపక్షాల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. కొద్దిరోజులే సభ కొనసాగడంతో కొత్త సభ్యుల ప్రమాణస్వీకారానికి సగం టైం సరిపోయింది. దీంతో బడ్జెట్ ప్రవేశపెట్టడం కుదరలేదు. అందువల్ల ఈ నెల 23న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్ను పార్లమెం టులో ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను ఆమె దక్కించుకోనున్నారు. ఇప్పటివరకు వరుసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పిం చిన ఘనత మొరార్జీ దేశాయ్ పేరిట ఉండగా.. ఆ రికార్డును నిర్మలా సీతారామన్ అధిగమించనున్నారు.

# కొత్త ఇసుక పాలసీకి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేసే ప్రణాళికలపై కూడా కేబినెట్‌లో చర్చించారు. పౌరసరఫరాల శాఖ 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చేందుకు.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కోసం ఎన్సీడీసీ నుంచి 3 వేల 200 కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లింపుపై విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీ వేయాలని కేబినెట్ నిర్ణయించింది. ముగ్గురు మంత్రులతో కమిటీని నియమించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. ఈ మధ్య ప్రభుత్వం వరుసగా రిలీజ్ చేసిన శ్వేతపత్రాలను కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు, పనితీరుపై కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలని.. శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై అనేక సందేహాలు ఉన్నాయని తెలిపారు. ఈ చట్టాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలే అమలు చేయలేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎవరితో చర్చించకుండానే చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరో





పించారు. నీతిఆయోగ్ ప్రతిపాదిత చట్టానికి, గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి సంబంధం లేదని వివరించారు. ఈ చట్టం వివాదాలను పెంచే విధంగా ఉందని, ప్రజలకు మేలు చేసేదిగా లేదని అన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ల్యాండ్ రికార్డ్సు వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసేందుకు చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుకపై కమిటీ వేసి పర్యవేక్షణ చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. ఇసుకపై గత ప్రభుత్వం కోర్టులకు తప్పుడు సమాచారం ఇచ్చిందని అన్నారు. పాత ఇసుక విధానం, పలు ఒప్పందాలు రద్దు చేశామని తెలిపారు.రాబోయే రోజుల్లో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించి ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన సాగును అందుబాటులోకి తీసుకు రానున్నామని వివరించారు. దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన మంత్రి వర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, సీఎస్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే దిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా డేవిడ్ వాన్స్ భార్య భారతీయ-అమెరికన్. ఆమె పేరు ఉషా చిలు కూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్టాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు. అంతేకాదు యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా కూడా పని చేశారు. ఆమె తర్వాత ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ సంస్థలకు కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేశారు. యేల్ యూనివర్సిటీలో నాలుగేళ్లపాటు పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత కేంబ్రిడ్జ్ నుంచి ఉషా చిలుకూరికి గేట్స్ ఫెలోషిప్ దక్కింది. దీంతో ఆమె తన అధ్యయనాలను కొనసాగించారు. కేంబ్రిడ్జ్‌లో వామపక్ష, ఉదారవాద బృందాలతో కలిసి పనిచేశారు. 2014లో డెమొక్రాట్ పార్టీ సభ్యురాలిగా ఆమె రిజిస్టర్ అయ్యారు. కాగా యేల్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్ పొందిన జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో ఉషా చిలుకూరికి పరిచయం అయ్యింది. ఒకరినొకరు ఇష్టపడడంతో 2014లో ఈ జంట కెంటకీలో పెళ్లి చేసుకున్నారు. ఒక హిందూ పూజారి ప్రత్యేక నిర్వహించిన వేడుకలో ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఉషా వాన్స్ తన భర్త జేమ్స్ డేవిడ్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా గ్రామీణంలో దిగజారుతున్న పరిస్థితులపై ఆయన ఆలోచనలకు ఒక రూపం తీసుకొచ్చి 'హిల్‌బిల్లీ ఎలిజీ' పేరిట బుక్‌గా రూపాంతరం చెందించారు. ట్రంప్ కుటుంబానికి వాన్స్ ఎలా దగ్గరయ్యారు వంటి ఆసక్తికరమైన విషయాలను ఇందులో పొందుపరిచారు. 2016లో ఈ బుక్ అమెరికాలో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ అమెరికా ప్రజలు ట్రంప్‌ను ఏవిధంగా అధికారంలోకి తీసుకొచ్చారో ఈ బుక్‌లో వివరించారు. ఇక ఒహియో సెనేట్ సీటులో గెలుపు కోసం డేవిడ్ వాన్స్ ప్రయత్నిస్తున్నప్పుడు కూడా ఆమె తనవంతు సహకారం అందించారు. జేమ్స్ డేవిడ్ వాన్స్-ఉషా చిలుకూరి వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు ఇవాన్( 6), వివేక్(4), మిరాబెల్(2). రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా తన భర్త ఎంపికైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. మా జీవితాల్లో ఏ మార్పు రావాలని





కోరుకోవడం లేదు. కానీ జేమ్స్‌పై నాకు నమ్మకం ఉంది. అతనంటే నాకు చాలా ప్రేమ. జీవితంలో ఏం జరుగుతుందో వేచిచూద్దాం' అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నేను మతపరమైన కుటుంబంలో పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రులు హిందువులు. హిందుమతం వారిని మంచి తల్లిదండ్రులను చాలా మంచి వ్యక్తులుగా మార్చింది. అది చూస్తూ నేను పెరిగాను. జేమ్స్ వాన్స్ దేని కోసం ఆరాటపడుతున్నాడో నాకు. అది అతనికి సరైనదని పించింది' అని ఆమె చెప్పారు. కాగా అమెరికా రాజకీయ వ్యవస్థలో భారతీ యుల ప్రాబల్యం, మన సంస్కృతికి అక్కడి రాజకీయ నాయకులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో తెలియజేస్తోంది. ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జె.డి.వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాలకు బానిసయ్యారు. దీంతో వాన్స్ తాతయ్య దగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లా జర్నల్‌కు సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన 'హిల్‌బిల్లీ ఎలిజీ' పుస్తకం అత్యధికంగా అమ్ముడు కావడం తో పాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలను విమర్శిస్తూ వచ్చి చివరకు విధేయుడిగా మారారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జె.డి.వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకు న్నారు. ప్రత్యేకంగా హిందూ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవడం విశేషం.

# డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌కు విధివిధానాలు తయారు చేయాలని సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. కళాశాలల్లో డ్రగ్స్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్‌పై చైతన్యానికి స్వచ్ఛంద సంస్థల సాయం కోరాలని అధికారులకు మంత్రి లోకేశ్ సూచించారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ల నియామకాన్ని పరిశీలించాలన్నారు. 3,220 లెక్చరర్ పోస్టుల అంశం ప్రస్తావనకు రాగా.. న్యాయపరమైన చిక్కులు తొలగించి భర్తీకి కసరత్తు చేపట్టాలని చెప్పారు. పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు తగ్గడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.3,480 కోట్లు బకాయిలు ఇవ్వలేదని, దీంతో విద్యార్థుల ధ్రువపత్రాలు ఆయా సంస్థల్లోనే ఉండిపోయాయని చెప్పారు. పాత ఫీజు రీయింబర్స్ మెంట్‌పై విధివిధానాలు రూపొందించాలని విద్యాశాఖామంత్రి నారాలోకేశ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యాదీవెన, వసతి దీవెనకు సంబంధించి గత ప్రభుత్వం 3,480 కోట్లు బకాయిలు విధించిన సంగతి తెలిసిందే. బకాయి విడుదల చేయకపోవడంతో ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు ఉన్నాయి. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 3220 లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. న్యాయపర చిక్కులను తొలగించి త్వరగా పోస్టుల భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాజకీయ ప్రమేయం లేకుండా నియామకం జరగాలి. ప్రతిభ ఆధారంగా, పారదర్శకంగా పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాలి. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్ ఇయర్, ఎగ్జామినేషన్ షెడ్యూల్, క్యాలండర్ రూపొందించాలి. నిర్ణీత సమయంలో పరీక్షలు నిర్వహణ, ఫలితాల ప్రకటన చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి అని' అధికారులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.'గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్స్ తగ్గాయి. అడ్మిషన్స్ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. అడ్మిషన్లను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలను డ్యాష్ బోర్డులో పొందుపర్చాలి. ఇంజనీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజులు ఏ మేరకు ఉండాలి, రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబేడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోసం కాలేజీల ఎంపిక గురించి చర్చ జరిగింది అని' మంత్రి నారా లోకేశ్ తేల్చి చెప్పారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు అంశాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు.

# నేడు మోదీతో బాబు భేటీ

**అమరావతి,జూలై 15 (ఆంధ్రపత్రిక) :** ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరారు. మరికాసేపట్లో ఢిల్లీకి చేరుకుంటారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులను మరోసారి కలవనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రెండవసారి ఢిల్లీ పర్యటన చేపట్టారు. రాష్ట్రానికి రావల్సిన నిధుల విషయంలో ఢిల్లీ పెద్దలతో మరోసారి చర్చించనున్నారు. జూలై 3న ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు దాదాపు మూడు రోజుల పాటూ అక్కడే ఉన్నారు. వివిధ శాఖల కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. ఇదాలా ఉంటే గతంలో అనేక అంశాలపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు దీనిపై ఒక నివేదికను కూడా కేంద్రం పెద్దలకు సమర్పించినట్లు సమాచారం. తాజాగా కేబినెట్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఉచిత ఇసుక పాలసీతోపాటూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీంతో పాటూ ఆగస్ట్ 15 నుంచి 180కి పైగా అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చి పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.దీంతో పాటూ మరీ ముఖ్యంగా జూలై 23 నుంచి మూడు రోజులపాటూ అసెంబ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక నిర్ణయం వెలువడనప్పటికీ పరిస్థితులు అన్నీ చక్కబెట్టుకునేందుకు కేంద్రం నుంచి తగిన సాయం పొందేందుకు ప్రణాళికల్లో భాగంగా ఈ ఢిల్లీ పర్యటన ఉండనున్నట్లు సమాచారం. ఒక వైపు సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కావల్సిన నిధులను సమకూర్చుకునేందుకు సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజప్తి చేసేందుకు మరోసారి ఢిల్లీకి వెళ్లారు సీఎం చంద్రబాబు. వీటన్నింటితో పాటూ విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేకంగా కోరనున్నారు. గత వారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా చర్చలు జరిపారు. అపరిష్కృత విభజన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించుకునేందుకు మంత్రులు, అధికారులతో ఒక కమిటీని వేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలకు సంబంధించి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించాలని కోరనున్నట్లు సమాచారం. దీంతో పాటూ రాష్ట్రానికి రావల్సిన నిధులను సత్వరమే విడుదల చేయాలని కోరనున్నారు. ఈ క్రమంలో పదిహేను రోజుల వ్యవధిలో సీఎం చంద్రబాబు మరోసారి ఢిల్లీకి వెళ్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

### కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ కఠిన ఆదేశాలు

**హైదరాబాద్,జూలై 15 (ఆంధ్రపత్రిక):** డ్రగ్స్ నియంత్రణ పైముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ నియంత్రణ పైన పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న విదేశీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలెక్టర్లు,ఎస్పీలో సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మానవ అక్రమ రవాణా నియంత్రణకు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పీస్ కమిటీలను పునరుద్ధరించాలని చెప్పారు.బాధితుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి.. క్రిమినల్స్‌తో కాదని స్పష్టం చేశారు. డ్రంకన్ డ్రైవ్ తో పాటు డ్రైవ్ ఆన్ డ్రగ్స్ కూడా ఉండాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి పూట ఫుడ్ కోర్ట్‌ల విషయంలో ఇబ్బంది రానివ్వొద్దని సూచించారు. నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎవరో చెబితే కలెక్టర్లు,ఎస్పీలకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని, సమర్థత ఆధారంగా నిర్ణయం తీసుకున్నామని తేల్చిచెప్పారు. కలెక్టర్లు తప్పని సరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందేనని హుంకుం జారీ చేశారు.డిజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు ఫిజికల్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని వివరించారు. రుణమాఫీ అమలుపైన కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు.

## హోంమంత్రి అనిత ఆగ్రహం

**అమరావతి, జూలై 15 (ఆంధ్రపత్రిక):** బాధితులపైనే హత్య కేసు మోపిన గుంటూరు పోలీసులపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. నల్లపాడు పోలీసు స్టేషన్‌లో పెట్టిన ఈ కేసును రీఓపెన్ చేసి విచారణ చేయాలని హోంమంత్రి ఆదేశించారు. తమ కుమార్తెను కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేసేందుకు వెళ్తే హత్య కేసు పెట్టి ఖాకీలు వేధింపులకు గురిచేసిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. నల్లపాడుకు చెందని శంకరలీలా తన కుమార్తెను కిడ్నాప్ చేశారని నల్లపాడు పోలీ సులకు గతంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన శంకర లీలాపై హత్య కేసు పెట్టి వేధింపులకు నల్లపాడు పోలీసులు గురిచేశారు. రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ సంఘటనపై సచివాలయంలో హోంమంత్రిని కలిసి శంకర లీలా చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేసి ఖాకీలు వేధించారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే ఈ కేసును రీఓపెన్ చేసి ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని గుంటూరు పోలీసు ఉన్నతాధికారులకు హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

## తాగునీటి అవసరాలకే నీటిని వినియోగించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయం మేరకు ఏపీకి 4,500 టీఎంసీలు, తెలంగాణకు 5.414 టీఎంసీల నీటిని కేటాయించింది. శ్రీశైలం నుంచి పవర్ హౌసెస్ ద్వారానే నీరు విడుదల చేయాలని బోర్డు పేర్కొంది. బుధవారం నుంచి నీటి విడుదలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు అనుమతిచ్చింది. తాగునీటి అవసరాలకే నీటిని వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

# ఆటోనగర్ పూర్తి చేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం

## ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఆటోనగర్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి- బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటికి 5 టీఎంసీల విడుదల- సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు సాగర్ జలాలు: ప్రత్తిపాటి







**చిలకలూరిపేట,జులై 16 ( ఆంధ్రపత్రిక):** నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన ఆటోనగర్‌ను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి చిలకలూరిపేటకే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తామని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సకల సౌకర్యాలతో త్వరలోనే లబ్ధిదారులకు అక్కడ కేటాయించిన ప్లాట్లు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. చిలకలూరిపేట మండలం పోతవరం వద్ద ఆటోనగర్‌ను మంగళ వారం ఆయన పరిశీలించారు. తెదేపా గత ప్రభుత్వం 2016లోనే ఈ ఆటోనగర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టామని, ఆటోమొబైల్స్ యూనిట్ల ఏర్పాటుకు ఏపీఐఐసీ 42.30 ఎకరాల భూమి కూడా కేటాయించిందన్నారు ప్రత్తిపాటి. నాడు రూ.50 కోట్లతో తొలిదశలో రహదారులు, విద్యుత్ స్తంభాలు, అంతర్గత మురుగు కాల్వలు పూర్తి చేసినా 2019లో ప్రభుత్వం మారడంతో ఆ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆటోనగర్ పనులు తిరిగి పట్టాలెక్కించేందుకు చేపట్టా ల్సిన చర్యలపై ఏపీఐఐసీ డీజడ్ఎం జీవన్, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీజడ్ఎం దొరబాబుతో చర్చించారాయన. ఆటోనగర్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఫేజ్-1, ఫేజ్-2లను కలిపి మధ్యలో ఉన్న భూముల రైతులు ముందుకొస్తే వాటిని కూడా అభివృద్ధి చేయాలని, గత పాలకుల్లా ఎవరిపై ఒత్తిడి మాత్రం చేయమని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. నాడు తొలి దశ పనులతో పాటు లబ్ధిదారులను కూడా ఎంపిక చేశామన్నారు. కానీ తర్వాత ఈ ఆటోనగర్‌కే కాదు ఇంకొక ఆటోనగర్‌కు కూడా స్థలం ఇస్తామని చెప్పిన వైకాపా అవన్నీ మరిచిపోయి ప్రజల్ని మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం మారడంతో ఇంతకాలానికి ఆ గ్రహణం వీడిందన్నా రు. టాటా, మహీంద్రా కంపెనీల తరహా జీపులు తయారుచేసే శక్తి సామర్థ్యాలు ఉన్న కార్మికులు ఇక్కడ ఉన్నారన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఆటోనగర్‌ను ఎందుకు నిర్లక్ష్యం చేశారో వారికే తెలియాల్సన్నారు. ఎంఎస్ఎంఈలో ఏమైతే ప్రయోజనాలు ఉన్నాయో వాటితో పాటు ఏపీఐఐసీ ద్వారా వచ్చే ప్రయోజనాలను తీసుకుంటామని వివరించారు. ఇక్కడి కార్మికుల్లో ఎక్కువమంది పేదలు, ముస్లిం మైనార్టీలు ఉన్నారన్నారు. వారం దరికి అనువుగా ఉంటే తప్ప ఇక్కడికి రారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లి ఎంతమేరకు వారికి రాయితీలు ఇప్పించాలో అంత ఇప్పిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా స్టేట్ జీఎస్టీ 9% ఐదేళ్లు ఉచితంగా ఇప్పిస్తామంటున్నారని తెలిపారు. ఐదేళ్లు రాయితీ ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రాయితీ, అభివృద్ధి కూడా చేయాల్సి ఉందన్నారు. ఎంఎస్ఎంఈలో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం వరకు రాయితీ వస్తుందన్నారు. 3 శాతం వడ్డీ రాయితీలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ, రాష్ట్ర ప్రభుత్వం అయితే 25 పైసలకే రుణాలు ఇప్పించే సౌకర్యం ఉందని ఏపీఐఐసీ అధికారులు చెప్పారన్నారు ప్రత్తిపాటి. విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూపాయి తగ్గించే సౌకర్యం కూడా ఉందని చెప్పారని, ఏది ఏమైనా రాయితీలు ఎక్కువ ఉంటే తప్ప ఈ ఆటోనగర్ ముందుకు వెళ్లే అవకాశం లేదన్నారు. ధర కూడా తగ్గించమని చెబుతున్నారన్నారు. గతంలో స్క్వేర్ మీటర్ రూ.1096 పెట్టారని, కానీ ఆ ధర ఎక్కువగా ఉందని చెబుతున్నారని, కాబట్టి వీటన్నింటిపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన తర్వాత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చిలకలూరిపేట ఆటోనగర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆయనకు వివరించి ఏవిధంగా రాయితీలు కల్పించాలో చర్చిస్తామన్నారు. ఈ ఆటోనగర్‌లో మొత్తం 42.30 ఎకరాల్లో 613 ప్లాట్‌లు ఉన్నాయ న్నారు. 613 మంది కార్మికులకు ఇవ్వొచ్చని తెలిపారు. ఏదైనా పెద్ద షెడ్డు నిర్మాణం చేసుకోవాలంటే 2, 3ప్లాట్‌లు కూడా తీసుకో వచ్చన్నారు. దానికి అనుగుణంగా యూనియన్ బ్యాంకు కూడా సిద్ధంగా ఉందన్నారు. నెల రోజుల్లో దీనికి ఒక కార్యాచరణ, కార్యరూపం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో కొందరు ప్లాట్‌ల కోసం డబ్బులు కట్టి వెనక్కి తీసుకున్నారని, ప్రస్తుతం వారి ఆలోచనలు ఏవిధంగా ఉన్నాయో పరిగణనలోకి తీసుకుంటాం అన్నారు. మొత్తం మీద ఆటోనగర్ ఏర్పాటుతో చిలకలూరిపేటను ప్రత్యేక స్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. తాగునీటి అవసరాల దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణమే సాగర్ కుడి కాల్వ ద్వారా 5 టీఎంసీలను విడుదల చేయాలని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట చెరువులను పరిశీలించిన తర్వాత ఇదే విషయమై నిన్న జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడినట్లు చెప్పారు. బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తారని, సోమ లేదా మంగళవారానికి చిలకలూరిపేట చెరువుకు జలాలు చేరే అవకాశం ఉందన్నారు. దానికి తగిన విధంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించామన్నారు. నిన్న రాత్రి నుంచే పట్టణానికి నీటి సరఫరాను పెంచాలని సూచించామన్నారు. గత పాలకుల తప్పిదాల వల్లనే నెల రోజులుగా పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. రాబోయే 15 రోజుల తర్వాత చిలకలూరిపేట మంచినీటి సమస్య కూడా పరిష్కారం కాబోతుందన్నారు.

# ప్రథమ్ సంస్థల ఆటోమోటివ్ ట్రైనింగ్ సెంటర్ నందు యువతకు అవగాహన కార్యక్రమం




**గుంటూరు , జూలై 16( ఆంధ్రపత్రిక ) :** అంతర్జాతీయ యువతనైపుణ్యాత దినోత్సవం సందర్భంగా ప్రథమ్ సంస్థల ఆటోమోటివ్ ట్రైనింగ్ సెంటర్ నందు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యాసంస్థల అధినేత డా బాలస్వామి విచ్చేసి యువతకు వారి భవిష్యత్తుకి నిర్దేశమైన ఖచ్చితమైన ఆశయం ఉండి దాని కొరకు కృషి చేయాలని సందేశమును అందించారు. ముఖ్యంగా యువత చేతులలో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది అని యువత ద్వారానే దేశం అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని యువత అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది తద్వారా భారత దేశానికి కూడా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి యువత చాలా ప్రముఖ పాత్ర సమాజంలో పోషిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు కూడా ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి సి.ఎస్.ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గౌరి నాయుడు మరియు ప్రోగ్రామ్ మేనేజిక్ నిరంజన్ , గౌతమి. మరియు జెసిబి గుంటూరి వారి సేల్స్ బిజినెస్ హెడ్ వెంకట్ మోహన్, సర్వీస్ మేనేజర్ రవి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ శశిధర్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలి



**బాపట్ల ,జూలై 16( ఆంధ్రపత్రిక ) :** గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని ప్రొఫెసర్ విజయ్ కుమార్ అన్నారు.నల్లమడ రైతు సంఘం సమావేశంమండల పరిధిలోని చెరువు జమ్ములపాలెం లో మంగళవారం రామాలయం వద్ద జరిగింది. 8 దశాబ్దాలపైగా పెదనందిపాడు , పర్చూరు ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ముగ్గురు ముఖ్యమంత్రుల వాగ్దానాలు ,అసెంబ్లీలో ప్రకటనలు ఆచరణకు నోచుకోలేదన్నారు.2023, జూన్ 28 నుండి గుంటూరు జిల్లా కలెక్టర్ ఆఫీసు ఎదురుగా వందలాదిమంది రైతులు 20 రోజులు పైగా నిరసన దీక్ష చేశారు. ఆ సందర్భంలో రాష్ట్ర నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి రైతులకు సంఘీభావం తెలిపారు.21 వ రోజు న నిరసన దీక్షా శిబిరాన్ని పోలీసులు ఆక్రమించి నిరసన దీక్ష ను భగ్నం చేశారు. నిరసన దీక్ష చేయటానికి వస్తున్న రైతులను . నిరసన దీక్ష ను భగ్నం చేసి, ఆందోళనపై దాడి తర్వాత 29 మంది రైతులపై పోలీసులు కేసులు పెట్టారన్నారు. అందులో 16 మంది మహిళా రైతులపై అక్రమ కేసులు పెట్టారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న 29 మంది రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు కేటాయించి, అవసరమయిన చర్యలనన్నిటినీ కాలపరిమితి తో కూడిన ప్రణాళిక తో , నీరందించే చర్యలు వెంటనే చేపట్టాలన్నారు.తరచు నల్లమడ వరదల వలన ముంపుకు గురవుతున్న ఈప్రాంతానికి శాశ్వత వరద నివారణ కోసం ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసింది. 2016 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాకుమానులో , నల్లమడ వరద నివారణకు నిధులు కేటాయిస్తున్నామని ప్రకటించారు.కావున ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు వెంకట కమలాకరరావు, మానం విజేత,వైఏ చౌదరి,కామేపల్లి కృషిబాబు,జిల్లళిళమూడి సర్పంచ్ గండికోట సుబ్బయ్య, పువ్వాడ బసంత్ కుమార్ పంగులూరి శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

# బొప్పూడిలో తొలి ఏకాదశి నిర్వహణకు వైభవంగా ఏర్పాట్లు





**చిలకలూరిపేట, జూలై 16 (ఆంధ్రపత్రిక):** విశిష్టమైన తొలి ఏకాదశిని పురస్కరించుకుని చిలకలూరిపేట మండలం బొప్పూడి కొండపై ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద వేడు కల నిర్వహణకు వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే ఏకాదశి, విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరమైన బుధవారం రోజు రావడంతో ఈ పర్వదినాన్ని మరెంతో ప్రత్యేకంగా భావిస్తూ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం స్వామివారిని దర్శించుకున్నారు. జస్టిస్ బి.కృష్ణమోహన్ స్వగ్రామం బొప్పూడిలో వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు గ్రామంలోని ఆలయాలకు జస్టిస్ కుటుంబం వంశపారంపర్య ధర్మకర్తలుగా ఉన్నారు. ఈ సందర్భంగా అర్చక బృందం వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికింది. ఏటా బొప్పూడి కొండపై తొలి ఏకాదశి సందర్భంగా తిరునాళ్లు నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం కొండపై కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఏపీ జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. అంతకు ముందు కొండపై ఉన్న ఆలయంలో కల్యాణ వెంకటేశ్వరస్వామికి జస్టిస్ బి.కృష్ణమోహన్ దంపతులు, ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. తొలి ఏకాదశి పర్వదినం ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్‌ను ఆయన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మర్యాద పూర్వకంగా కలిశారు. జస్టిస్ దంపతులను శాలువాతో సత్కరించారు.

# 55వ కల్కి జయంతి మహోత్సవానికి మిమిక్రీ ఆర్టిస్టు కాసుల కృష్ణంరాజుకు ఆహ్వానము



**గుంటూరు , జులై 16( ఆంధ్రపత్రిక ):** ఈ నెల 17వ తేదీ తమిళ నాడు రాష్ట్రం తీరునల్వేళి జిల్లా ముగ్దాల్ గ్రామం లో ప్రసిద్ధి గాం చిన మనుజ్యోతి ఆశ్రమం లో నేషనల్ ఇంటిగ్రిటీ డే సందర్భ ంగా జరగ నున్న 55వ కల్కి జయంతి మహోత్సవం మరియు ఆల్' 'రెలిజి యన్ కాన్ఫరెన్స్ కు గుంటూరు కు చెందిన మిమిక్రీ ఆర్టిస్ట్ డా.కాసుల కృష్ణం రాజు కు ఆహ్వానం అందింది. ఆ రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమం లో కె.కె. తరంగిణి ఈవెంట్స్ పేరిట మిమిక్రీ, లాక్విజమ్ తో వినో దాన్ని పంచబోతున్నారు. ఈ కార్యక్రమునికి దేశ నలుమూలల నుండి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పండితులు పాల్గొననున్నారు. తదుపరి మనుజ్యోతి ఆశ్రమ పధాన నిర్వహకులు కాసుల కృష్ణంరాజును మిమిక్రీ రంగంలో తన సత్తా చాటినందుకు ప్రశంశలు తో పాటు ఘనంగా సత్కరించనున్నారు.

# రాష్ట్ర మంత్రులను కలిసిన బొడ్డు



**కోరుకొండ, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకట రమణ చౌదరి మంగళవారం రాష్ట్ర మంత్రులను మర్యాద పూర్వకంగా కలిశారు. అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చంనాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్, స్త్రీ శిశుసంక్షేమ, గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లను రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలి



**బాపట్ల ,జూలై 16( ఆంధ్రపత్రిక ) :** ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆమోదించారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్య తనిచ్చి రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యత, ప్రాధాన్యత లేని రంగాల కు కలిపి మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,443.60 కోట్లు రుణం ఇవ్వాలని రూపొంది ంచిన ప్రణాళికను ఆమోదిస్తున్నట్లు కమిటీ చైర్మన్, కలెక్టర్ ప్రకటించారు. ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ.11,719 కోట్ల రుణాలు ఇవ్వాలని ఆయన చెప్పారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ.1,724 కోట్ల రుణాలు ఇవ్వాలని వివరించారు. ప్రాధాన్యత రంగంలోనే తొలి ప్రాధాన్యతగా వ్యవసాయానికి రూ.10,053కోట్ల రుణాలు ఇవ్వాలన్నారు.

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,153.33కోట్లు కేటాయించాలన్నారు. విద్యా రుణాలు, గృహ నిర్మాణాలు, విద్యుదీ ్ధకరణ, సామాజిక అవసరాలు, తదితరమైన ప్రాధాన్యత రంగాలకు రూ.512 కోట్లు రుణాలు ఇవ్వాల న్నారు. వార్షిక ప్రణాళికను తక్షణమే అమలులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి రూ.20,272కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. అందులో వ్యవసాయరంగానికి రూ.12,792 కోట్లు కాగా, పరిశ్రమలకు రూ.1, 611కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.921 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు రూ.4,9 47కోట్లు రుణాలు ఇచ్చినట్లు వివరించారు. బాపట్ల జిల్లాలో 28 బ్యాంకులు పనిచేస్తున్నాయన్నారు. ప్రధానంగా సిసిఆర్ సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పించాలన్నారు. యాంత్రిక పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహివాలన్నారు.

ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.10,743కోట్లు రుణం ఇవ్వాలని లక్ష్యం కాగా రూ.12,792కోట్ల రుణాలు పంపిణీ జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. గతేడాది లక్ష్యాలకు మించి రుణాలు ఇవ్వడంపై అభినందించారు.

లక్ష్యాలను చేరుకోవడంతో పాటు నిర్దేశించిన అన్ని రంగాలకు రుణాలు నూరు శాతం చేరాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి అవసరమైన నగదు ముందుగా సిద్ధం చేసుకోవాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నందున ఆ సామాజిక వర్గాలకు లక్ష్యం మేరకు రుణాలు చేరేలా చూడాలన్నారు. ఫిక్స్ డిపాజిట్ లు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి సదరు ఖాతాదారులకు వాటిని చెల్లించాలని సూచించారు. వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత నివ్వాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ బ్యాంక్ అధికారులంతా సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల సామాజిక అభివృద్ధికి రుణ సదుపాయం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, లీడ్ బ్యాంకు కన్వీనర్ మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డు డిడిఎం రవికుమార్, ఆర్ బి ఐ నవీన్, వివిధ బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారుల పైన శాఖాపరమైన చర్యలు

## గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు : జులై 16( ఆంధ్రపత్రిక ):** నగరంలో ప్రజారోగ్యానికి భంగం కల్గేలా పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండడం పలు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడం, సమగ్ర పర్య వేక్షణ లోపం పై నగరపాలక సంస్థ సిఎంఒహెచ్ డాక్టర్ ఆషా ని సరెండర్ చేస్తున్నామని, బృందావన్ గార్డెన్స్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్.వి.ఎస్.ప్రసాద్ ని సస్పెండ్, కొత్తపేట శానిటరీ ఇన్స్పెక్టర్ హిదయతుల్లా పై చార్జెస్ ఫ్రేం చేసి, అక్కడి నుండి బదిలీ చేస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళ వారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం, బ్రాడిపేట, కోబాల్ట్ పేట, కొత్తపేట, అరండల్ పేట, పొత్తూరివారి తోట, గుంటూరు వారి తోట తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి ఆయా ప్రాంతాల్లో రోడ్ల వెంబడి చెత్త కుప్పలు ఉండడం, కార్మికులు ప్రధాన రోడ్ల స్వీపింగ్ ప్రారంభిచక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసి, సంబందిత అధికారుల పై చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ సచివాలయం వారిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ జరగని ప్రాంతాల్లో ప్రజలు రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్థాలు వేస్తున్నారని, ఆయా సచివాలయ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏ స్థాయి అధికారుల పైన అయిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలోని పలు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ నిర్దేశిత సమయం విధుల్లో ఉండడం లేదని, ప్రదానంగా మస్టర్ కి కూడా హాజరు కావడం లేదని తమ దృష్టికి వచ్చిందని, బుధవారం నుండి మస్టర్లను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. శానిటరీ సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపం వలన పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వారి పని తీరుని కూడా సమీక్ష చేస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల కల్లా కార్మికులు, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్ల హాజరు నివేదిక తమకు పంపాలని, ప్రతి ఒక్కరూ వైర్ లెస్ సెట్ తప్పని సరిగా వినియోగించాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. వార్డ్ సచి వాలయాల వారిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగా లని, సచివాలయం పరిధిలో చెత్త సేకరణ సమయం ముందుగా ప్రజలకు తెలియచేయాలన్నారు. మస్టర్ అయిన వెంటనే ప్రదాన రహదార్ల స్వీపింగ్ ప్రారంభించాలని, శానిటేషన్ కార్యదర్శులు కార్మికుల పనిని దగ్గర ఉండి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం ప్రాధాన్యత క్రమంలో గ్యాంగ్ వర్క్ జరగాలని, ప్రస్తుత వర్షాలకు డ్రైన్లలో వ్యర్థాలు అడ్డుపడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పర్యటనలో ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సోమ శేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజవర్గంలో నూతనంగా ఏర్పాటైన బహుజన కూటమి



**రౌతులపూడి,జూలై 16 (ఆంధ్రపత్రిక) :** రౌతులపూడిలో నూతన ంగా ఏర్పాటు చేసిన బహుజనల కూటమి ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పిల్లి బలరాముడు న్యాయవాది ప్రత్తిపాడు ఎస్సి మాట్లాడుతూ ప్రత్తిపాడు తాలూకాలో ఉన్నటువంటి అపారమైన మైనింగ్ మరియు వనరుల సంపద ఉన్న ప్రత్తిపాడు వెనకబడే ఉందని మరియు ఈ యొక్క మెట్ట ప్రాంతమునకు గత కొంత కాలంలో మూడు ఫ్యాక్టరీలు శాంక్షన్ అయినా వాటిని పట్టించుకునే ప్రజాప్రతినిధులు లేరని ఉపాధి లేకుండా తొమ్మిది వేల పైచిలుకు నిరుద్యోగులు ఉన్నారని మరియు ప్రజలకు ఎటువంటి ప్రజా ప్రతినిధుల ద్వారా గాని ప్రభుత్వం వారి ద్వారా గాని ఆటంకములు ఏర్పడిన మా కూటమి ముందుండి వారికి న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పిల్లి బలరాముడు న్యాయవాది ,వైస్ ప్రెసిడెంట్ కంపాస్ శివకుమార్, కార్యదర్శి సుర్ల శ్రీనివాసరావు ,కొప్పుల వెలమ జాయింట్ కార్యదర్శి కొత్తపల్లి అర్జున రావు, కోశాధికారి గాడి మహేశు, దేవర శ్రీను, పంపన పోయిన చెల్లారావు నేతల కొండబాబు, కట్టు అప్పారావు పాల్గొన్నారు.

# రోగులు గర్భిణీలకు రొట్టెలు,పాలు, పండ్లు పంపిణీ



**గోకవరం, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరం లో సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెల ను మంగళవారం కంబాల శ్రీనివాసరావు మనవడు మహదేవ్ వీర్ , అయన సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు ,అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈమంగళవారం కూడా యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్ర మాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపా రు. ఈకార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, జాజుల లక్ష్మి, తొరం అప్పారావు, తదిత రులు పాల్గొన్నట్టు కంబాల శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీవారి ఆలయంలో
# శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

- వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు
టీటీడీ ఇఓ జె. శ్యామలరావు
- శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుమల, జూలై 16 ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవా రం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఇఓ జె.శ్యామలరావు పాల్గొన్నారు. ముందుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయ ప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సే నులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండి తట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళ వాయి ద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఇఓ, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రా లలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనుల వారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాదవస్త్రంతో "పరి వట్టం "(చిన్న పట్టు గుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వ ర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు శ్రీశ్రీశ్రీ పెద్దజీయంకి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంగారికి, టీటీడీ తరఫున ఇఓకి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. "రూపాయి" హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

**వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు : టీటీడీ ఇఓ**

ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ, సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారని చెప్పారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చిందన్నారు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవని తెలిపారు. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి - ఏప్రిల్ నెలలకు మార్చినట్టు వివరించారు. సాయంత్రం పుష్పపల్లకీపై స్వామి, అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ఓ నరసింహ కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు, ముఖ్య అర్చకులు కిరణ్ స్వామి, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**శ్రీరంగం నుండి తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ**

ఆణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగం శ్రీ రంగనాథస్వామి తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం ఉదయం శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కన గల తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి మఠంలో శ్రీవారి సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ శేఖర్ బాబు, తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం కలిసి పట్టువస్త్రాలను మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడ వీధుల ప్రదక్షిణగా ఆలయంలోకి తీసుకెళ్లారు.

అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి కుమార గురుబాలన్, శ్రీరంగం ఆలయ ఆలయ జాయింట్ కమిషనర్ మారియప్పన్, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం స్వామివారిని దర్శించుకున్న
# ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర



**ఐరాల, జూలై 16 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ఐరాల మండలం లో కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి పంచామృతం అభిషేకంలో పాల్గొననున్న ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర, సోమవారం కాణిపాకం విచ్చేసిన ఏపీ మద్యం శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సోమవారం పూతలపట్టు నియోజకవర్గం లోని నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలతో ఘనంగా సన్మానించారు, మంగళ వారం స్వామివారి పంచామృతం అభిషేకంలో పాల్గొననున్నారు.

# గుడిసె దగ్ధం

**5 లక్షల ఆస్తి నష్టం**



**ఎమ్మిగనూరు, జూలై 16 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో 24వ వార్డు రాఘవేంద్ర కాలినిలో విద్యుత్ ప్రమాదానికి గురై గుడిసె దగ్ధం 5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు అరవ శీను. మహేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు అరవ శీను మాట్లాడుతూ పిల్లల ఫీజులకు దాచివుంచిన నగదు ఐదులక్షల రూపాయలు, పది తులాల బంగారు,యాభై తులాలు వెండి, ధాన్యం అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయిందని బోరున విలపించారు. ఎలాగైనా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.స్థానికిలు. సమాచారంతో ఘటన విషయం తెలుసుకున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## టీటీడీ స్థానికాలయాల్లో
# శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జూలై 16 ఆంధ్రపత్రిక :** తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం సాయంత్రం ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో దీనికి ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టిటిడి వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు, వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి - ఏప్రిల్ నెలలకు మార్చారు.

**శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం... :** శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారిని వేంచేపు చేసి సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పుండరీక వల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షణగా తీసుకువచ్చి శ్రీ గోవిందరాజస్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, డిప్యూటీ ఇఓ శాంతి, ఏఈఓ మునికృష్ణ రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కోదండరామాలయంలో .... :** శ్రీ కోదండరామాలయంలో సోమవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకుఆలయంలోని గరుడాళ్వార్ ఎదురుగా శ్రీ సీతా లక్ష్మణ సమేత కోదండరాములవారి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ప్రత్యేకంగా ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, చలపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయలో
# 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ 16 సెప్టెంబర్ 2024
ప్రవేశ పరీక్ష తేదీ 18 జనవరి 2025
- కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి



**తిరుపతి,జూలై 16 ఆంధ్రపత్రిక :** జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-2026 విద్యా సంవత్సరాకి గాను ఆరో తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది అని తిరుపతి విశ్వం పోటి పరీక్షల సమాచార కేంద్ర అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధిస్తే అత్యున్నత ప్రమాణాలతో సీబీఎస్ఈ సిలబస్‌తో ఉచితంగా చదువు, వసతి, భోజనం కల్పిస్తారు అని, రెగ్యులర్ చదువతో పాటు నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలకు కూడా శిక్షణ ఇస్తున్నారు అని తెలిపారు. ఈ జవహర్ నవోదయాలు దేశవ్యాప్తంగా 653 ఉన్నాయి, వీటిలో ఏపీలో 15, తెలంగాణలో 9 ఉన్నాయి. ఒక్కో నవోదయ విద్యాలయంలో గరిష్ఠంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారని చెప్పారు. 2025-2026 విద్యా సంవత్సరంలో అయిదో తరగతి చదువుతున్నవారు జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్టు (జేఎన్‌వీఎస్‌టీ) రాయడానికి అర్హులు అని తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష 18 జనవరి 2025 న, దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ : 16/09/2024 అని తెలిపారు.2 024 నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యా సంస్థల నందు శిక్షణ పొందిన 52 మంది విద్యార్థులు సీట్లు సాధించి రికార్డు సృష్టించారన్నారు. పరీక్షకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

## మిట్టూరు పంచాయితీలో
# ప్రత్యేక పారిశుధ్య పనులు



**ఐరాల, జూలై16 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం. సోమవారం ఐరాల మండలంలోని మిట్టూరు పంచాయతీలో గల గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలు పేడ దిబ్బలు డ్రైనేజీ కాలవలు రోడ్డుపై ఉన్న మట్టిని శుభ్రం చేయించడం జరిగింది. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లతో కలిసి పనిచేయడం. వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేష్, విస్తరణ అధికారి కుసుమ కుమారి, పంచాయతీ కార్యదర్శి ఏ. మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా
# బాధ్యతలు చేపట్టిన కే అనుపమ



**నందికొట్కూర్, జూలై 16(ఆంధ్రపత్రిక):** నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా, మంగళవారం, కే అనుపమ, బాధ్యతలు స్వీకరించారు, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఆమెకు మర్యాదపూర్వకంగా కలిశారు, నందికొట్కూరు పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ప్రత్యేకంగా శానిటేషన్, సీజనల్ వ్యాధులు పై దృష్టి సారించాలని, కమిషనర్ అనుపమను కోరారు, అనంతరం కౌన్సిలర్లు అబ్దుల్ రావుఫ్, కాకపోగు,చిన్నరాజు, లాలూ ప్రసాద్, రమేష్‌ను కలిసి,కమిషనరు, అనుపమకు,శభాకాంక్షలు తెలిపారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన షిప్పింగ్ చైర్మన్



**లేపాక్షి, జూలై 16 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని విజయకుమార్ ఐఏఎస్ (షిప్పింగ్ చైర్మన్ వాటర్ వాటర్ వేస్ అథర్టీ ఆఫ్ ఇండియా) కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిం చారు. వీరిని ఆలయ అర్చకులు మరియు దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి ఎం హెచ్ నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో సత్కరించారు. తదనంతరం ఆలయం యొక్క విశిష్టతను గురించి తెలుసుకొని తెలుసుకున్నారు. లేపాక్షి సిల్పకళ సంపద ఎంతో ప్రాముఖ్యమైన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర పురావస్తు శాఖ బాలకృష్ణారెడ్డి తాసిల్దార్ బాల నరసింహులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్ బాలిక మిస్సింగ్
# మిస్టరీ కేసులో ఇద్దరు అరెస్ట్

**నంద్యాల,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**



**నందికొట్కూరు, జూలై 16 (ఆంధ్రపత్రిక):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం పగిడాల మండలంలోని ముచ్చుమర్రి గ్రామం నుండి,9 సం. ల బాలిక అడుకోవటానికి పార్కు కు వెళ్ళి తిరిగి ఇంటికి రానందున ఆమె తండ్రి సంగెం చిన్న మద్దిలేటి, ముచ్చుమరి,పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇచ్చారు, దానిపై అదే రోజు మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనదని, జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా మంగళవారం మీడియో సమావేశంలో ఆయన తెలిపారు,నందికొట్కూర్, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ బాలిక ఆచూకీ కనిపెట్టుట కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు డి.ఎస్.పి, శ్రీనివాసరావు, అధర్వంలో గాలింపు చర్యలు చెప్పడం జరిగిందన్నారు.విచారణలో తప్పిపోయిన అమ్మాయి, పై ముగ్గురు మైనర్ అబ్బాయిలు అత్యాచారం, చేసి అమ్మాయిని చేతులతో గొంతు నులుమి, చంపి వేశారు, తరువాత కొంత దూరం సైకిల్ పై మరియు మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని అలాగే ఆ అమ్మాయి శవాన్ని కృష్ణా నది బ్యాక్ వాటర్ లో వారి తండ్రుల సహాయంతో శవానికి రాయి కట్టి నదిలో పడవేసినట్లు ప్రాథమిక దర్యాప్తు లో, తేలిందన్నారు.,,ఈ మిస్సింగ్ సంఘటనపై కర్నూల్ డిఐజి , నంద్యాల జిల్లా ఎస్పీ మరియు ఏ డి డి ఎల్ ఎస్పీ, ముచ్చుమర్రి గ్రామంలోనే మకాం వేసి గాలింపు చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగినట్లుఆయన తెలిపారు. ఈ గాలింపు చర్యలలో సీఐ స్థాయి అధికారులను 6 టీమ్స్ గా ఏర్పాటు చేసి, గజ ఈత గాళ్ల ద్వారా మరియు ఎస్డిఆర్ఎఫ్ మరియు ఎన్డీఆర్ ఎఫ్ టీమ్, లను, 06 స్పెషల్ పార్టీ బృందాలు,డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలు, టెక్నికల్ టీమ్‌లను రంగంలోకి దించి, గాలింపు చర్యలు చేపట్టగా మైనర్ బాలిక ఆచూకీ లభ్యం కాలేదు, ముగ్గురు మైనర్లు, బాలురను,వారి తల్లిదండ్రులను అదుపులో తీసుకొని, అలాగే ఆ అమ్మాయి శవాన్ని లభ్యం కాకుండా నదిలో పడేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది, దీనితో కాటం యోహాన్, బుల్లెద్దుల సద్గురుడులను, అరెస్టు చేసి కోర్టుకు తరలించడం అయినది, పై బృందాలన్నీ అమ్మాయి ఆచూకీ కొరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వెల్లడించారు, ఈ కార్యక్రమంలో ఎస్పి రఘువీరారెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాసరావు, సీఐ ప్రకాష్ కుమార్, తదితర పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో
# వైభవంగా జ్యేష్ఠాభిషేకం ప్రారంభం



**తిరుమల, జూలై 16 (ఆంధ్రపత్రిక) :** తిరుపతి శ్రీ గోవింద రాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న జ్యేష్ఠాభిషేకం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రతి ఆషాఢ మాసంలో తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి కైంకర్యాలు నిర్వహించారు. శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవింద రాజస్వామివారి ఉత్సవమూర్తు లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ల తో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజస్వామివారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూ టీ ఇఓ శాంతి, ఏఇఓ మునికృష్ణ రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రాధాకృష్ణ, ధనంజయులు పాల్గొన్నారు.

## డిఎస్పీ విష్ణురఘువీర్ అధ్వర్యంలో
# సైబర్ క్రైమ్స్ అవగాహన సదస్సు



**వి.కోట, జూలై 16(ఆంధ్రపత్రిక):** ప్రస్తుతం యువత ఎక్కువగా ఎదుర్కొంటున్న సమస్య సైబర్ నేరాలు, న్యూడ్ కాల్స్, లోన్ యాప్ తదితరాలపై పలమనేరు డీ ఎస్పీ విష్ణు రఘువీర్ ఆధ్వర్యంలో స్థానిక పై ఎమ్ ఆర్ కళ్యాణమండపంలో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలకు రూపాలైన పిల్లలు సైబర్ నేరగాళ్ల చేతిలో బలికాకండని విద్యార్థులకు సూచించారు. చెడుమార్గాల్లో ప్రయాణిస్తున్న యువతను మేల్కొలిపి మంచి మార్గంలో నడపడమే కాకుండా సైబర్ నేరస్తుల నుంచి బయటపడటానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఉదాహరణలతో ఆయన వివరించారు.అదేవిధంగా రోడ్డు ట్రాఫిక్ నియమాలను పాటించడం, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువతను ఎలా మంచి మార్గంలో నడిపించాలనే అంశాలపై ఆయన ప్రసంగించారు. ఈ తరం విద్యార్థులకు మొబైల్ ఫోన్లతో విడదీయరాని బంధం ఏర్పడిందని, మొబైల్స్ ద్వారా వచ్చే నష్టాలను వివరిస్తూ తక్కువగా వాడాలని సూచించారు. యువత కష్టపడి బ్రతకడం నేర్చుకోవాలని, జల్సాలకు అలవాటు పడి చిన్న వయసులోనే నేరాలకు పాల్పడటం తగదని హితవు పలికారు. పదో తరగతి పాస్ అయితేనే విద్యార్థులకు బైకులు కొనిపెట్టి వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని తల్లిదండ్రులను హెచ్చరించారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో సైబర్ నెరగాళ్లు అమ్మాయిలు ఫోటోలను మార్ఫింగ్ చేసి వాళ్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, దయచేసి విద్యార్థులు అలాంటి వాటిని దూరంగా ఉండాలని డిఎస్పి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ లింగప్ప, ఎస్సై బాబు, కళాశాల ప్రిన్సిపాల్స్,ఏ ఎస్సై జయకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకంలో
# వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సౌకర్యం




**ఐరాల, జులై 16 ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు వృద్ధులు వికలాంగులు కు ప్రత్యేక వాహనం, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు. కాణిపాకం దేవస్థానం నందు ఆలయానికి వచ్చేటువంటి వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక వాహన సౌకర్యం కల్పించిన కాణిపాక దేవస్థానం, కాణిపాకం బస్టాండ్ నుండి ఆలయం వద్దకు, ఆలయం నుండి బస్టాండ్ వద్దకు నడవలేనటువంటి వికలాంగులకు వృద్ధులకు ఈ సౌకర్యం కల్పించారు, ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని ఆలయ అధికారులు తెలిపారు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు సాంప్రదాయ దుస్తులతో రావాలని తెలిపారు.

# కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణం

## - సర్పంచ్, మాజీ సర్పంచ్ దంపతుల భారీ విరాళం

**కోరుకొండ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పురాతన ఆలయం స్థానంలో ఆలయ పునర్నిర్మాణం కోసం కోరుకొండ సర్పంచ్ అదే విధంగా మాజీ సర్పంచ్ దంపతులు ఆలయ నిర్మాణానికి మంగళవారం ఆలయ కమిటీకి భారీ విరాళం అందజేశారు. మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ స్వర్గీయ కటకం గరటయ్య మంగమణి దంపతుల జ్ఞాపకార్థం, వారి కుమారుడు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కటకం చలం అన్నపూర్ణ దంపతులు, స్వరూప్ శ్రీ వల్లీ దేవసేన సమేత



సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణం నిమిత్తం 50 వేల 116 రూపాయలు విరాళం అందజేశారు. అదేవిధంగా ప్రస్తుత కోరుకొండ గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజా వీర గణేష్




దంపతులు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణం నిమిత్తం 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. అదే విధంగా కాకినాడ రూరల్ కొత్త మంజీర గ్రామ కాపురస్తులు చిన్నారి సుబ్రహ్మణ్యం ఉదయలక్ష్మి దంపతులు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం 10 వేల 116 రూపాయలు విరాళం కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ, దాతలకు, వారి కుటుంబ సభ్యులకి ఆ స్వామివారి కరుణ కృపాకటాక్షాలు ఎల్లవేళలా మెండుగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ బదిరెడ్డి దొర, వుల్లి కాశీ, కోలా వీరేష్, నీరుకొండ బాబ్జి, లక్ష్మీ రామకృష్ణ, ఒంటిపల్లి రాంబాబు, స్థానిక నాయకులు తెలగంశెట్టి శ్రీను, మర్ల సీతారామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.





# ఫిర్యాదుపై "లేఅవుట్"ను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారిణి

**కె.కోటపాడు, జూలై 16 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ ఆదేశాలమేరకు జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి(డి.పి.ఒ.) ఆర్.శిరీషరాణి మంగళవారం మండలంలో కె.జె.పురం గ్రామంలోగల "లేఅవుట్"ను సందర్శించి పరిశీలించారు. ఈ లేఅవుట్ నిబంధనల మేరకు లేదని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ సదరు లేఅవుట్‌కు సంబంధించి సమగ్ర సమాచారంతో రెండురోజుల్లోగా తనకు నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులుతో పారిశుద్య, స్టాప్ డయేరియా, త్రాగునీరు తదితర కార్యక్రమాలపై జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారిణి, డి.పి.ఆర్.సి. ప్రిన్సిపాల్ ఇ.నాగలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బి.ఎస్.కె.ఎన్. పట్నాయక్, ఈఓపిఆర్డి పి.వి.వి.ఎస్.ప్రసాద్, పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ



**అనకాపల్లి. జూలై 16 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపూర్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం నందు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది ఎస్పీ గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడంలో, నాటు సారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో మరియు ఎన్ఫోర్స్మెంట్ అమలు చేయడంలో, భద్రత, బందోబస్తు మరియు ఎన్నికల విధులలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది జిల్లా పోలీస్ శాఖకు వెన్నెముకగా నిలిచిందని అభినందించి, తాను విజయవంతంగా విధులు నిర్వహించేందుకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ యస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి మరియు సంజీవరావు తదితర అధికారులు సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించారు.



## 23నుంచి 5రోజులపాటు 10 గ్రామాల్లో

# ఆధార్ క్యాంప్స్

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.ఎస్.కె.ఎన్.పట్నాయక్

**కె.కోటపాడు, జులై 16 (ఆంధ్రపత్రిక):** ఈ నెల 23వ తేదీ నుండి నుండి 27 వరకు మండలంలో తొలి, మలి దఫాలుగా 10గ్రామాల్లో ఐదురోజులపాటు ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహించనున్నారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.ఎస్.కె.ఎన్.పట్నాయక్ మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. సచివాలయాల పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పెండింగ్ ఉన్న ఆధార్ సర్వీసులను చేస్తాం న్నారు. ప్రధానంగా కొత్త ఆధార్ నమోదు, ఆధార్ డాక్యుమెంట్, తప్పనిసరిగా బయో మెట్రిక్ అప్డేట్ సేవలు చేస్తారన్నారు. దాలివలస శిబిరంలో పింద్రంగి, కొరువాడ, గవరపాలెం, ఎ.కోడూరు, సింగందొరపాలెం గ్రామాల వారు, కె.జె.పురం శిబిరంలో వి.సంతపాలెం, వారాడ, అర్.వై.అగ్రహారం, సూదివలస, మర్రివలస గ్రామాల వారు ఆయా తేదీలలో ఆధార్ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. దాలివలస గ్రామం ఆధార్ క్యాంప్‌లో డిజిటల్ అస్సిస్టెంట్ అర్.జనార్ధనరావు, కె.జె.పురం ఆధార్ క్యాంప్‌లో డిజిటల్ అస్సిస్టెంట్ పి.మౌనిక తదితర సచివాలయ సిబ్బంది ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు అందిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్నాయక్ తెలిపారు.

# డ్రమ్ సీడర్ విధానంను ప్రోత్సాహిస్తున్న ఐటీసీ బంగారు భవిష్యత్తు



**ఎటపాక, జూలై 16 (ఆంధ్రపత్రిక):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏటపాక మండలం విస్సపురం గ్రామంలో డ్రమ్ సీడర్‌ని ఉపయోగించి వెద వరి సాగును ప్రోత్సాహిస్తూ వరి విత్తనాలు విత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటపాక మండల వ్యవసాయ అధికారి రాబిన్ సుదర్శన్ మాట్లాడుతూ సాదారణ వరి సాగు చేసే అన్ని నెల రకాల్లో డ్రమ్ సీడర్ విధానం చేపట్టవచ్చు అని, విత్తన విత్తే విధానం కోసం భూమిని సిద్ధం చేసుకుని, వీలైనంత వరకు భూమి చదునుగా ఉండేలా చూసుకోవాలని, విత్తన రకాన్ని బట్టి ఎకరానికి 8 నుండి 12 కేజీల వరకు విత్తనాలు సరిపోతుందని ఈ విధానం వలన రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఈ విధానమును ప్రోత్సాహిస్తున్న సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు మేనేజర్ సాగర్ భాటియా, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ సతీష్, గణేష్, అరుణ్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ బుద్దులు.నాగేశ్వరరావు,రజాక్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ రామస్వామి, వాడే రాజు మరియు గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది.

# జీవో నెంబర్ 54ను రద్దు చేయాలి

## - యు.టి.ఎఫ్.డిమాండ్

**కూనవరం,జూలై 16 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని జగ్గవరం క్రాస్ రోడ్లో యు.టి.ఎఫ్.కూనవరం మండల కమిటీ ఆధ్వ ర్యంలో జీవో నెంబర్ 54ను రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ జీవో నెంబర్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్.కూనవరం మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయగల్గిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) చట్టాన్ని ఎందుకు రద్దు చేయలేదని, గత ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్ ను కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం ఈ నెల 12న విడుదల చేసిన గెజిట్ జీవో నెంబర్ 54ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, సిపిఎస్, జిపిఎస్‌లను



రద్దు చేసి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని 20 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు జరుగుతున్న దీనిపై ప్రభుత్వాలు సరైన నిర్ణయాలు తీసుకోకపోగా రకరకాల జీవోలతో ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సీత, యశోద, కుమారి, ప్రమీల, గౌతమి,రవి, ఆనంద్, మహేష్, సుబ్బారావు, మహాతి తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం పీ.హెచ్.సీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీతో పాటు బడ్జెట్ కేటాయించాలి

### ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగావు



**కూనవరం,జూలై 16 (ఆంధ్రపత్రిక):** రెండేళ్ళ క్రితం కూనవరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు ఆరోగ్య కేంద్రానికి బడ్జెట్ కేటాయించాలి. ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగావు మంగళవారం నాడు డిప్యూటి డీఎంఅండ్ హెచ్‌వో డా.పుల్లయ్యకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ కూనవరం పీ.హెచ్.సీలో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నప్పటికీ సిబ్బందిని నియమించక పోవడంతో రోగులకు వైద్య సేవలు అందించలేకపోతున్నారని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. బడ్జెట్ లేకపోవడం వలన మెడిసిన్‌కి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ఆన్లైన్‌లో ఈ-ఔషధి పోర్టల్ లేక అనేక ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్వేశ్వరరావు, సాయి కుమార్, రమేష్, నగేష్, రాజు, సతీశ్, జీవన తదితరులు పాల్గొన్నారు.

# కరుణించని వరుణుడు

ప్రమాదకర స్థితిలో మెట్టపొలాల్లోని వరినారు

కావడి నీళ్లతో వరినారును తడుపుతున్న రైతన్నలు



**వేపాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** వరుణుడు కరుణించక పోవడంతో మండల రైతాంగం ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే మండల రైతాంగం వేసిన వరి నారుకు అవసరమైన సాగునీరు అందక పోవడం, వర్షాలు పుష్కలంగా పడకపోవడంతో కరువుచాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లపు పొలాల్లో వేసిన వరి నారు కాస్త ఆశాజనకంగా కనిపిస్తున్నప్పటికీ మెట్ట ప్రాంతాల్లో పోసిన వరి నారు మాత్రం ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నట్లు రైతులు భావిస్తున్నారు. వరుణుడు కరుణించినా లేకపోయినా కొద్దో గొప్పో నీరు పోసైనా వరి నారును బ్రతికించుకోవాలన్న తలంపుతో రైతులు సమాయత్తమయ్యారు. కావడి తో నీళ్ళు మోసి మెట్ట ప్రాంతాల్లోని వరి నారును తడిపే ప్రక్రియకు రైతులు శ్రీకారం చుట్టారు. వరి పంట సాగుకు అనువైన వాతావరణం కోసం రైతులు ఎదురు చూసి చూసి చేసేది లేక కావుల్లతో నీరు మోసి నారును రక్షించుకునేందుకు రైతులు పడుతున్న తపన ఫలిస్తుందో లేదో వేచి చూడాల్సి వస్తోంది.



# జాకేరులో జన రంజకంగా గ్రామసభ

### ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం

### గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్ ఎం.పీ.టీ.సీ.వార్డు సభ్యులు

**వేపాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** మండలంలోని జాకేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ బుద్దా చిన్నమ్మలు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా జన రంజకంగా జరిగింది. ముందుగా గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు అజెండాను ప్రవేశపెట్టారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్ కే.సన్యాసిరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ దుర్గాభవాని, ఎం.ఎల్.హెచ్.పి గమ్య, వీఆర్వో శ్రీనివాసరావు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు దోమ్మంగి ప్రేమ్ కుమార్, మహిళా పోలీస్ ఆర్.సంతోషి, ఆధ్వర్యంలో ఆయా శాఖల పనితీరు,చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్యం, త్రాగునీరు సౌకర్యాలపై ప్రముఖంగా చర్చించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నమ్మలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తొండవరపు వెంకటరమణ, గ్రామ పెద్దలు బుద్ధ అప్పలనాయుడు, కలవలపల్లి వెంకటరమణ, కలవలపల్లి శంకర్రావు, కలవలపల్లి సూరిబాబు, నరేంద్ర, గ్రామ వికలాంగుల సంఘం ప్రెసిడెంట్ కోలా వీరన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు

### అలరించిన విద్యార్థినుల దింసా నృత్య ప్రదర్శనలు





**వేపాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ పంచాయతీ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాన్ని విద్యార్థినిలు ప్రదర్శించారు. ఈ మేరకు విద్యార్థులతో కలసి పాఠశాల సిబ్బంది నృత్యాన్ని చేసి ఆనందంగా గడిపారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన 5,6,7,8,9 తరగతుల విద్యార్థులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినిలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.



# శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభం

కల్కి అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

రథయాత్రను ప్రారంభించిన జనసేన నాయకులు మెరాశెట్టి రాంకీ, టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర



**అనకాపల్లి. జూలై 16 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో శ్రీ బలబద్ర శ్రీ సుభద్ర సమేత శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి వారినీ దర్శించుకొని తిరుగు రథయాత్ర మంగళవారము ఘనంగా ప్రారంభించిన జనసేన పార్టీ నాయకులు మెరాశెట్టి రాంకీ, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర రథయాత్రను ప్రారంభించారు. కల్కి అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకుని, ముక్కులు తీసుకన్నారు తిరుగు రథయాత్ర సందర్భంగా దేవాలయంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిలిచే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ దాడి బుజ్జి మరియు సభ్యులును జగన్నాథ స్వామి పండగ ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను, మరియు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజు సులోచన, అనకాపల్లి పట్టణ సీఐ శంకర్ రావు ,ప్రధాన అర్చకులు బొంకుపల్లి సత్యానారాయణ, పీలా నాగ శ్రీను, ఆళ్ల రామచంద్రరావు, మల్ల శ్రీను,దాడి వాసు, ఎల్లపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కషాయాలు తయారీపై రైతులకు శిక్షణా కార్యక్రమం



**వేపాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** వరి తదితర పంటల్లో వచ్చిన తెగుళ్లు నివారణకు అవసరమైన కషాయాలు తయారీపై మండలంలోని పాటూరు గ్రామంలో మహిళా రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రకృతి వ్యవసాయ శాఖ ట్రైనర్ కే.ఈశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన పలు పత్ర కషాయం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. వరి పంటల్లో వచ్చిన తెగుళ్ల గురించి రైతులు బెంగ పడాల్సిన పనిలేదని, వాటి నివారణకు వివిధ రకాల కషాయాలు వాడటం వలన పూర్తి స్థాయిలో నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన తెలిపారు. రైతుల వద్ద పలుపత్ర కషాయం ఉంటే అన్ని రకాల తెగుళ్ళకు సంజీవినిలా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ హేమలత, ఎం.సి.ఆర్.పి ఈశ్వరమ్మ, ఐ.సి.ఆర్.పి సంతోషి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ శాసనమండలి సెక్రటరీ జనరల్ నియామకం

**ఏపీ శాసనమండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్**
**ఏపీ శాసనమండలి నోటిఫికేషన్ జారీ**

**అమరావతి, జూలై 16 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆయనను నియమిస్తూ ఏపీ శాసనమండలి నోటిఫికేషన్ జారీ చేసింది. రామాచార్యులు రాజీనామాతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రసన్న కుమార్‌ను నియమించింది. గతంలో ఆయన సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ పనిచేశారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు

**మాగుంట శ్రీనివాసులు రెడ్డి**



**ఒంగోలు, జూలై 16 (ఆంధ్రపత్రిక):** హిందువుల తొలి పండుగగా ఖ్యాతిచెందిన తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక స్థానము న్నది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదసులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలపాటు క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. ఈ రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి నచో విశేష ఫలితాలు మనకు కలుగుతాయని పురాణాలు తెలియజేస్తూన్నాయి. కనుక జిల్లా ప్రజ లందరూ తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి, విశేష ఫలితాలు పొంద వలసినదిగా కోరుచూ తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు మీకు తెలియజేయుచున్నాను.



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు

**క్యాబినెట్ భేటీలో పలు సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు**

**అమరావతి, జూలై 16 (ఆంధ్రపత్రిక):** ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు మంత్రి వర్గం ఆమో దం తెలిపింది. కొత్త ఇసుక విధానం, పౌర సరఫరాల శాఖ రూ. 2వేల కోట్ల రుణానికి ప్రభు త్వం గ్యారంటీ తదితర అంశాలకు ఆమోదముద్ర వేశారు. నూతన ఇసుక విధానంపై త్వరలో విధివి ధానాలు రూపొందించనున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3,200 కోట్ల రుణానికి వ్యవసాయ, సహకార కార్పొరేషన్కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈనెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. టేబుల్ ఎజెండాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారంలోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా పనితీరుపైనా సమీక్షించారు. ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయా లపైనా సమావేశంలో చర్చించారు.









రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో కలిసారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. - విజయవాడ,(ఆంధ్రపత్రిక)













## తిరుమలలో శోభాయమానంగా పుష్పపల్లకీ సేవ

# బాలిక హత్య హత్య కేసులో సంచలన విషయాలు

❑ శవాన్ని రాయికట్టి నదిలో పడేసినట్లు గుర్తింపు ❑ బాలురుకి సాయం అందించిన తల్లిదండ్రులు ❑ నంద్యాల ఎస్పీ ఆదిరాజ్ సింగ్ వెల్లడి



**నంద్యాల, జూలై 15 (ఆంధ్రపత్రిక):** ఏపీలో సంచలనం రేపిన బాలిక సామూహిక హత్యాచారం ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. నంద్యాల జిల్లా ముచ్చు మర్రిలో 8 ఏళ్ల బాలికపై ముగ్గురు మైనర్ బాలురు అఘాయిత్యానికి పాల్పడి హత్య చేయడం తెలిసిందే. బాలురు సెల్‌ఫోన్లో అశ్లీల వీడియోలు చూసేవారని, ఈ క్రమంలో అఘాయిత్యం చేసి ఉంటారని నంద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, మాజీ ఎస్పీ రఘువీరా రెడ్డి తెలిపారు. మొదట బాలిక మృతదేహాన్ని ఆ బాలుర తండ్రి మరొకరి సాయంతో గడ్డిలో పెట్టి వనమలపాడుకు బైకు మీద తీసుకెళ్లా రు. అక్కడి నుంచి పుట్టిలో తీసుకెళ్లి బాలిక మృతదేహానికి రాయికట్టి కృష్ణా నదిలో పడేశారని సంచలన విషయాలు వెల్లడించారు. పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటారని అఘాయిత్యానికి పాల్పడిన ఓ బాలుడి తండ్రి, పెదనాన్న బాలిక డెడ్ బాడీని మాయం చేశారు. వారిని కేసులో ఏ4, ఏ5గా చేర్చనున్నారు. ముచ్చుమర్రి బాలిక కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని, మృతదేహం కోసం అన్ని ప్రయత్నాలు చేశామన్నారు. సాక్ష్యాలు సేకరించిన తరువాత కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మొదట బాలిక మిస్సింగ్ 69/21 సెక్షన్ నుంచి 70/2, 103/1, 238ఏ గా కేసును మార్చినట్లు నంద్యాల ఎస్పీ మంగళవారం మీడియాకు తెలిపారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. మొదట బాలిక మిస్సింగ్ కేసు నమోదుచేయగా, అనంతరం కేసును అత్యాచారం, హత్య సెక్షన్లు జత చేసినట్లు ఆయన వెల్లడించారు. బాలికలు, యువతులు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు తరచూ కౌన్సెలింగ్ ఇస్తున్నాం, చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నా ఇలాంటివి జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక మిస్సింగ్ ఫిర్యాదు వచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆడుకు ంటున్న ఓ చిన్నారి చెప్పిన సమాచారంతో దర్యాప్తు ముమ్మరం చేసి ముగ్గురు మైనర్ బాలుర్ని గు ర్తించిన ట్లు చెప్పారు. నంద్యాల జిల్లాలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో కొన్ని రోజుల కిందట ముగ్గురు బాలురు ఓ8 ఎనిమిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి, అత్యాచారం చేశా రు. విష యం ఎవరికైనా చెబుతుందని బాలికను హత్య చేశారు బాలురు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన ముగ్గురు 14 నుంచి 16 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలురను అదుపులోకి తీసుకున్నారు. రోజులు గడుస్తున్నా, బాలిక మృతదేహం లభ్యం కావడం లేదు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు రోజుల తరబడి కృష్ణా నదిలో వెతికినా ప్రయోజనం లేకపో యింది. పోలీసులు బాలురు చెప్పిన చోట తవ్వి చూసినా బాలిక డెడ్ బాడీ దొరకలేదు. మరోసారి విచా రించగా శవాన్ని నదిలో పడేశామని చెప్పగా ఆ కోణంలో విచారణ చేపట్టి, గజ ఈతగాళ్లు కాలువలో గాలించినా డెడ్ బాడీ దొరకలేదు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు...

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.శివారెడ్డి, కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు తదితరులు..

# అరాచకానికి అడ్డాగా వైకాపా

**- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



**గుడివాడ, జూలై 16 (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా గుడివాడలోని శరత్ థియేటర్లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని పట్టణంలోని శరత్ థియేటర్‌ను ఆక్రమించుకుని గత ఐదేళ్లుగా వైకాపా కార్యాలయం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే శరత్ టాకీస్‌ను యాజమాన్యం స్వాధీనం చేసుకుంది. యాజమాన్యంలో ఒకరైన మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, తెదేపా నేతలు తేనీటి విందుకు హాజరయ్యారు. థియేటర్లో వైకాపా ఫ్లెక్సీలు, కొడాలి నాని ఫొటోలను యాజమాన్యం తొలగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. తమకు జరిగిన అన్యాయంపై థియేటర్ హక్కుదారులు తనను కలిసినట్టు చెప్పారు. గుడివాడలో ఇన్నాళ్లు అరాచకానికి అడ్డాగా వైకాపా కార్యాలయం నిలిచిందన్నారు. "ఇక్కడకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది. చివరకు ముగ్గురు హక్కుదారులు థియేటర్‌కు వస్తే బెదిరింపులు ఎదుర్కొనే పరిస్థితి. గుడివాడ వ్యాప్తంగా కొడాలి నాని అనుచరులు పేద, మధ్యతరగతి వర్గాల ఆస్తులను కబ్జా చేశారు. మేం అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే కొడాలి నాని కబ్జాలో ఉన్న తొమ్మిది ఎకరాల స్థలాన్ని హక్కుదారులకు అప్పగించాం. తెదేపా ప్రజల తరపున పనిచేస్తుంది. ప్రజల డబ్బు కోసం ఆశపడే వాళ్లెవరూ తెదేపాలో లేరు" అని వివరించారు. థియేటర్ వాటాదారుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... "ఏళ్ల తర్వాత నా ఆస్తిని చూసుకునేందుకు వచ్చాను. 75 శాతం వాటా ఉన్న మేము.. మా కష్టాన్ని ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరాం. మా భాగస్వాముల హక్కుగా ఆస్తిని పరిరక్షించుకుంటాం" అని తెలిపారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com